తెలుగులో
వెలువడుతున్న
ఏకైక హాస్య
మాస పత్రిక

# హాస్యానందం

నవంబర్-2021
వెల: రూ.20

సంపూర్ణ హాస్య మాస పత్రిక



సన్ ఆఫ్ ఇండియా
దర్శకునితో
ఫాదర్ ఆఫ్ ఫన్

శ్రీవాసం గంగాధర్
స్మారక కార్టూన్ పోటీ
ఫలితాలు

నాగ్రాజ్
కార్టూన్ల అనుబంధ
పుస్తకం





దీపావళి ప్రత్యేక సంచిక

గత ఏడు సంవత్సరాలుగా డాక్టర్ స్మైల్ క్లబ్ నిర్వహిస్తున్న ఫౌండర్
డాక్టర్ వి.వి. రామ్ కుమార్, డాక్టర్ వి. కమల మరియు డయాబెటిక్ అవగాహనలో
నేషనల్ అవార్డ్ అందుకున్న మా రామ్ కుమార్ కు అభినందనలు

-కుటుంబ సభ్యులు



డా॥ వి.వి.రామ్‌కుమార్, డా॥ వి.కమల, చి॥ వి.పూజశ్రీ



పూటుకూరి సుబ్బారావు



జి.వి.కె.మోహన్, లక్ష్మీకుమారి, Lt Col విజయ్, పూనమ్, విహాన్, అహనా



పి.ఈశ్వర్ గుప్తా, పి.సత్యకుమారి, కిరణ్, ప్రశాంతి, దివ్య



కళ్యాణి, హర్ష-కెనడా

స్వచ్ఛమైన చిరునవ్వుకి... అచ్చమైన చిరునామా...

# హాస్యానందం

సంపూర్ణహాస్య మాస పత్రిక

**Publisher& Editor-**
**Ramu. P**

**Full Pillar** :Bnim
**Cartoon Feature Editor**:Bachi

**నవంబర్-2021**
**19వ సంవత్సరం ✦ 209 వ సంచిక**

**ముఖచిత్రం: రుహాని శర్మ**
**కార్టూన్: శర్మ**

*D.T.P:* P. Ramalakshmi, 9440304993
*Digital Media Director:* Surya

**సంవత్సర చందా-రూ.300/-(పోస్టల్ చార్జీలతో)**
**2 సంవత్సరాల చందా-రూ.500/-(పోస్టల్ చార్జీలతో)**
**జీవిత చందా- రూ.5000/-లు**

Editorial Office:
**HASYANANDAM**
# 8-215/4, Near Ramalayam,
**Po:YERRABALEM-522 503**
Mangalagiri Mandal, Guntur dist.
*Ph* : **9849630637**

**Hyderabad & Secunderabad Distributors:**
M.Panduranga, **Risingsun News Agency**
Abids, Hyderabad. Cell. 9666680857.

**గమనిక:**
ఈ పత్రికలో ప్రచురింపబడే వ్యంగ్య, హాస్య రచనలు, కార్టూన్లు కేవలం హాస్యం కోసం ప్రచురించినవి మాత్రమే. ఏ వ్యక్తిని గాని, సంస్థని గాని కించపరచాలన్నది మా అభిమతం కాదు. ఈ పత్రికలో ప్రచురించిన రచనలన్నీ ఆయా రచయితల వ్యక్తిగత అభిప్రాయాలు మాత్రమే.

**Well Wishers:**
Dr.K.V.Ramanachary, *(I.A.S.Retd)*
Tanikella Bharani
Dr.Sudarsan
K.V.V.Satyanarayana

## హాయ్...హానందంగా...

**హాస్యానందం అభిమానులకు... ఆప్తులకు...**
**హాస్యప్రియులకు దీపావళి శుభాకాంక్షలు.**

మనం ఏదైనా ముఖ్యమైన పని ప్రారంభించాలనుకుంటే అనుభవజ్ఞుల సలహాలు, అయినవాళ్ళతో సంప్రదింపులు చేసి ఆ పని మొదలెడతాం. ఈ పద్ధతి వలన మనం చేసే పనుల్లో ఏవైనా లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవడానికి అవకాశముంటుంది. ఒక సంస్థలోగానీ కుటుంబాల్లో గానీ ఇది ఒక మంచి పద్ధతి. అయితే కొంతమంది అడక్కుండానే సలహాలు ఇచ్చేస్తుంటారు అవి పాటించకపోతే వారి మనోభావాలు దెబ్బ తినేసాయని వాపోతుంటారు. ఆ సదరు వ్యక్తులు బాధ్యత తీసుకోరుగానీ పెత్తనం చెలాయించడానికి ఆరాట పడుతుంటారు. వారి ముఖ్యోద్దేశం గుర్తింపు పొందడమే కాకుండా అందరితో 'మంచి'గా పేరు తెచ్చుకోవాలనే తాపత్రయం ఎక్కువగా కనిపిస్తుంది. అర్హత లేకున్నా... ఏదో ఒక మార్గంలో పని కానిచ్చేయాలని పరుగులెడుతుంటారు. అలాంటి వారితో చాలా జాగ్రత్తగా ఉండాలి. వారిని ఎంత దూరం పెడితే అంత మంచిది. అయితే వారిని దూరం పెట్టడం కూడా కష్టమే... మరియు ప్రమాదకరం. ఇలాంటి మనస్తత్వం కలవారితో జాగ్రత్తగా వ్యవహరిస్తూ... వారిని మెప్పిస్తూనే పనులు చక్కబెట్టుకోవాలి.

పెత్తనం కోసం కాకుండా ప్రేమగా ప్రవర్తిస్తే...అందరి అభిమానానికి పాత్రులవుతాము.

అందరూ ఆనందంగా...
ఆరోగ్యంగా ఉండాలని
కోరుకుంటూ...

Ramu.P





Smile in Every Page...Satisfaction in Every Smile || నవ్వుకు కారణం ఆనందం!

# ఎక్కడెక్కడ ఏమేమున్నాయి?...


## కథలు...

| | | |
|---|---|---|
| రాజకీయ పోలిట్రిక్కులు | -కందర్ప మూర్తి | -14 |
| బట్టతల కేశవరావ్ | -కంచనపల్లి ద్వారకనాథ్ | -18 |
| సహకారం | -జి.రంగబాబు | -36 |
| ఓరి మానవా!నీవు మారవా!? | -అభిమన్యు | -44 |
| ఆరనీకుమా ఈ దీపం | -వి.వి.ఆర్.కిషన్ | -48 |





## శీర్షికలు

| | | |
|---|---|---|
| ప్రోత్సాహక బహుమతులు | | -6 |
| ఫన్‌పంచ్ | గుండు సుదర్శన్ | -8 |
| 'పన్'చదార చిలుకలు | శంకరనారాయణ | -11 |
| తర్కారావు కథలు | గంగాధర్ వడ్లమన్నాటి | -35 |
| మాటల్లేవ్... | | -42 |
| నెలనెలా నవ్వుల వెన్నెల | | -46 |

## సీరియల్స్

| | | |
|---|---|---|
| ఇందు చందు-నవ్వులవిందు | కండ్లకుంట శరత్‌చంద్ర | -38 |

## ప్రత్యేకం

| | |
|---|---|
| శ్రీ వాసంగంగాధర్ స్మారక కార్టూన్ పోటీ ఫలితాలు | -12 |
| దీపావళి నవ్వులు | -17,37,50 |

### కార్టూన్ శీర్షికలు

| | | |
|---|---|---|
| స్పోర్టివ్ | -బాచి | -15 |
| హే భగవాన్! | -భగవాన్ | -16 |
| ఏడువారాల నవ్వులు | -అరుణ్ | -40 |
| సోగ్గాడే...చిన్ని... | -జాకీర్ | -41 |
| నవ్వే మందు | -ప్రసిద్ధ | -44 |
| బాసిజం | -హరగోపాల్ | -48 |


**కథలకు బొమ్మలు:** మురళీధర్, కృష్ణ, వెంకట్, సంగ్రామ్

## ఈ సంచికలో కార్టూనిస్టులు

- ఏవీఎమ్
- సరసి
- బాచి
- భగవాన్
- అరుణ్
- జాకీర్
- శర్మ
- ప్రభాకర్
- ప్రేమ్
- ప్రసిద్ధ
- పి.పి.నాయ్డు
- వందన శ్రీనివాస్
- ఎమ్.ఎ.రవూఫ్
- ఉలి
- రామ్‌శేషు
- హరగోపాల్
- గిరి
- తోపల్లి ఆనంద్
- వడ్డేపల్లి వెంకటేష్
- రంగాచారి
- టి.ఆర్.బాబు
- డేవిడ్
- నాగిశెట్టి
- చక్రవర్తి
- ఎన్.ఎస్.రావు
- జెన్నా
- నాని
- మోహన్ కుమార్
- ఎన్.ధీరజ
- టి.భాస్కర్
- పద్మ
- వి.బాలకృష్ణ
- వనజ
- పెండేల
- క్రిప్
- డి.శంకర్
- భాగీ
- పుష్పా
- సౌమ్య
- సురేంద్ర
- శేఖర్
- అయ్యప్ప
- సీతారామ్
- రవిశర్మ
- ఎమ్.రాము
- అత్తలూరి
- యువరాజ్
- శ్రీధర్

**అనుబంధ పుస్తకం మీ కోసం**

**19 వ పేజీ నుండి 34 వ పేజీ వరకు**

పేజీలు బయటకు లాగి 34వ పేజీలో గుర్తు పెట్టిన దగ్గర లోపలకు మడత పెట్టండి. మడిచిన దగ్గర పిన్ కొట్టి పైన కట్ చేస్తే, 32 పేజీల ఒక పుస్తకం తయారవుతుంది.

**కార్టూన్ల గ్రంథాలయం మీ ఇంట ఏర్పరచుకోండి!**

**ఈ నెల నాగ్రాజ్ కార్టూన్ల పుస్తకం ఉచితం!**

హాస్యానందం సౌజన్యంతో

ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం (14,నవంబర్) సందర్భంగా

## రామ్‌కుమార్స్ డయాబెటిస్ అకాడమీ & డాక్టర్స్ స్మైల్ క్లబ్, గుంటూరు వారు నిర్వహిస్తున్న



## కార్టూన్లు, మినీ హాస్య కవితల పోటీలు

# చక్కెర 'కేళి'

| కార్టూన్ బహుమతులు | మినీ హాస్య కవితల బహుమతులు |
| --- | --- |
| రూ.500/-లు చొప్పున 10 కార్టూన్‌లకు బహుమతులు & ప్రశంసాపత్రం | రూ.500/-లు చొప్పున 10 కవితలకు బహుమతులు & ప్రశంసాపత్రం |

*నిబంధనలు:*


- ***అంశం- షుగర్ వ్యాధి గురించే అయ్యుండాలి!***
- *షుగర్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు, వచ్చిన తరువాత జాగ్రత్తలు సూచిస్తూ కవితలు, కార్టూన్లు పంపించండి.*
- *పేషేంట్లను కించపరిచేటట్లు, భయపెట్టేటట్లు కవితలు, కార్టూన్లు ఉండకూడదు.*
- *ఆరోగ్యంగా ఉండేందుకు అవగాహన పరిచేటట్లు కవితలు, కార్టూన్లు ఉండాలి.*
- *మాకు వచ్చిన అన్ని కార్టూన్లు, కవితలతో సావనీర్ ప్రచురించి, అందజేస్తాం!*
- *కవితలు 20 లైన్లకు మించి ఉండరాదు. కార్టూన్లు 300 లో స్కాన్ చేసి ఈమెయిల్‌కు పంపండి.* **hasyanandampoteelu@gmail.com**

*With best compliments from*
Dr.V.V.Rama Kumar,
**S.V.R. Diabetes Care & Research Centre**
Kothapeta, Guntur-522 001

**కార్టూన్లు, కవితలు చేరవలసిన ఆఖరి తేదీ నవంబర్-14,2021**

## ఈ నెల ప్రోత్సాహక బహుమతులు


మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
**కార్టూన్ ఇష్టులు**
**శ్రీ కె.వి.వి.సత్యనారాయణగారు**
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి
**ఒక మంచి కార్టూన్‌కి**
**రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.






మన కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సదుద్దేశంతో
**ప్రముఖ కార్టూనిస్టు**
**శ్రీ ఏవీఎమ్ గారు**
ప్రతి నెలా హాస్యానందంకు వచ్చిన కార్టూన్‌లలోంచి
**ఒక మంచి కార్టూన్‌కి**
**రూ.1000/-లు** బహుమతిగా ఇస్తున్నారు.










కార్టూన్‌ని ప్రాణంగా ప్రేమించిన **శ్రీమతి వాగ్దేవి జ్ఞాపకార్థం** కార్టూన్ కళని ఆరాధిస్తున్న కార్టూనిస్ట్‌లకు **వాగ్దేవి పురస్కారం**- ప్రతినెలా ఒక కార్టూనిస్ట్‌కి **1000 రూపాయలు& ప్రశంసాపత్రం** **శ్రీ వాగ్దేవి విశ్వేశ్వరరావు గారు** అందజేస్తున్నారు.

**ఈ నెల పురస్కార గ్రహీత -లేపాక్షి**





కార్టూనిస్ట్ **శ్రీ జె.ఎస్.ఆర్.**
**(జె.శ్రీరామచంద్రమూర్తి గారు)**
వారి తల్లి దండ్రుల జ్ఞాపకార్థం
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలని
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి
ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**






కార్టూనిస్టులపై ప్రేమతో, వాత్సల్యంతో
**శ్రీకుప్పచ్చి సుందరేశయ్య,**
**శ్రీమతి సత్యవతి (కోవూరు) వార్లు**
కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే
సదుద్దేశంతో హాస్యానందంకు వచ్చిన
కార్టూన్లోంచి ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**






కార్టూన్ కళతో
మనల్ని నవ్విస్తున్న
కార్టూనిస్టులకు
కృతజ్ఞతా పూర్వకంగా
**శ్రీ కావూరి శ్రీనివాస్,**
**సూరత్ గారు**
వారి తండ్రిగారు
**శ్రీ కావూరి లక్ష్మీకాంతం గారి స్మారకంగా**
హాస్యానందంకు వచ్చిన కార్టూన్లోంచి
ఒక మంచి కార్టూన్‌కి
**ప్రతినెలా 500 రూపాయలు**
**బహుమతిగా ఇస్తున్నారు.**






సినీ రచయిత, 'సన్ ఆఫ్ ఇండియా' దర్శకులు

## డైమండ్ రత్నబాబు ఫన్ ప్రశ్నలకు-
## ఫాదర్ ఆఫ్ ఫన్
## సుదర్శనమ్ పంచ్ సమాధానాలు



Cartoons: Sangram



✦ జిమ్‌కెళ్ళినా పొట్ట తగ్గట్లేదేమిటీ?

**నేను సెలూన్‌కెళ్ళినా జుట్టు రావట్లేదేమిటి? ఊర్కోండి, మరీ కామెడీ కాకపోతే... ఎళ్తేనే తగ్గిపోద్దా? చేస్తే తగ్గుద్ది... ఎక్సరసైజులు!**



✦ ఆడవాళ్ళు గొప్పా?... మగవాళ్ళుగొప్పా?...

**మా ఆడవాళ్ళని అడిగి చెప్తా!**



✦ భార్యల మాట భర్తలు వింటారు... మరి భర్తల మాట భార్యలు వినరేంటి?

**ప్రపంచంలో 'మాట్లాడే' భర్తలు లేనందువల్ల!**



✦ రంగు రంగుల ధనాలు వచ్చాయి... నల్ల ధనం రాదా?

**'ధనా'లెప్పుడూ బ్లాక్ అండ్(ఆర్) వైటే... 'నోట్లే' రంగు రంగులవి!!**




✦ మీలో ఎవరు కోటీశ్వరుడు- కోటి రూపాయల ప్రశ్న- ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏది?

**మీ ప్రశ్నకే కోటి రూపాయలైతే... నా జవాబుకి ఏమిస్తారో తేల్చండి!!**



✦ నీళ్ళు లేని సముద్రం ఎక్కడుంటుంది?

**నీళ్ళు లేని సముద్రం... కన్నీళ్ళు లేని జీవితం ఎక్కడా ఉండవు!... (అయినా, పొడిచారుగా కథ... విప్పుతాలెండి...) ప్రపంచ 'పటం' మీద!**




✦ అఫ్ఘనిస్తాన్‌లో ఆరుఎకరాల పొలం ఉంది... అమ్మాలంటే ఏం చేయాలి?

**సింపుల్‌గా, 'శ్మశానం అమ్మబడును' అని బోర్డెట్టండి!**



✦ దేవుడు ప్రత్యక్షమైతే ఏం కోరుకోమంటారు?

**కలలో కాకుండా, నిజంగా కనబడమని కోరుకోండి!**

✦ 'పులిహోర కలపడం ఎలా?' అనే బుక్ రాసాను. అమ్ముడవ్వాలంటే...?!

**బుక్కులు రాస్తే ఏమొస్తుంది నా పులిహోర... ఏదైనా మాంఛి 'రస'వత్తరమైన బయోపిక్ తీయండి, 'పులిహోర పాప' అనో... 'పాపతో పులిహోర' అనో!!**






✦ విజయమాల్య దగ్గర అప్పు ట్రై చేయొచ్చా?

**ఏంటీ... ఐపీ పెట్టడానికి ఇక్కడ ఇన్ని బ్యాంకులుండగా... పోయి పోయి, లండన్ బస్టాండ్‌లో... మాల్యాని అడుక్కుంటారా అప్పు? సరిపోయింది సంబడం ఇద్దరికీని!!**

✦ గడ్డాలు పెంచి బాబా అయిపోతే...?!

**గడ్డాలు, జులపాలు... పెంచితే పెరుగుతున్నాయనేగా... మీ అహంకారం? నేనెప్పటికీ బాబాగా మీకు పోటీ రా(లే)ననేగా మీ ధీమా? ఐ హర్టైడ్!!**



✦ రోహిత్ శర్మ వైఫ్ వచ్చినప్పుడే సెంచరీలు కొడుతున్నాడేంటి?

**షాపింగ్‌తో షాకివ్వకుండా... వైఫ్ కళ్ళ ముందు కూచుంటే ఆ రిలీఫే(కిక్కే) వేరప్పా! సెంచరీలు ఓ లెక్కే కాదప్పా!!**




✦ సన్నీలియోన్‌తో మంచి కుటుంబ కథా చిత్రం తీస్తే జనం చూస్తారా?

**సన్నీలియోన్(తో)ని పెట్టుకొని... 'మంచి, 'కుటుంబ', 'కథా' అంటూ ఇన్ని ఆంక్షలు కండీషన్లు పెడితే... అసలెవరు తీస్తారు? జనం ఎందుకు చూస్తారు?... మీకు బొత్తిగా 'కామ'న్ సెన్స్ లేనట్టుంది!!**




✦ నవరత్న ఆయిల్ ప్యాకెట్ అందింది... నవరత్నాలు అందట్లేదేంటీ?

**ఆయిల్ అందిందిగా మరింకేం, రాసుకుని గమ్మునుండక... ఈ డిమేండ్లేంటీ? అయినా డైమండ్ రత్నం దగ్గర ఆ రెండు ఉండగా మీగతావెందుకు అఫ్టరాల్ అనుకున్నారేమో!!**





✦ చేపకి ఈత నేర్పించిన మాస్టారు ఎవరు మాస్టారు?

**ఇంకెవరు శిష్యా?... సముద్రమే!... పక్షికి ఆకాశంలా!**




✦ **ఆర్.వి.మాధవీలత, యు.కె.**


ప్రవాసాంధ్రులు అంశంతో నిర్వహించిన కథల పోటీలో బహుమతి పొందిన కథలు బావున్నాయి. ముఖ్యంగా కొన్ని కథల్లో అంతర్లీనంగా విదేశాల్లో ఉన్న వాళ్ళ (మా) ఇబ్బందులను చర్చించిన తీరు మనసుకి తాకింది. కొందరూ తప్పని సరిగా ఉంటూనే ఏదో సాధించినట్లుగా మాట్లాడుతుంటారు... వారికి అద్దం పట్టిన కథకి మొదటి బహుమతి రావటం బాగుంది. ఎందుకంటే ఎక్కువమంది తీరు అలానే ఉంటుందనేది నా అనుభవం. కంగ్రాట్యులేషన్స్!

✦ **శివలెంక శ్రీశైలం, హైదరాబాద్**

ప్రవాసాంధ్రులు శీర్షికన ఎక్కువ కథలతో రూపొందిన హాస్యానందం బలే నవ్వించింది. థాంక్స్ టు కొయిలాడ. అమెరికాలో పని మనిషి కథ బాగుంది. బొబొరే సూపర్... ఇలా అన్ని కథలు వేటికవే సాటి. కార్టూన్స్ బాగున్నాయి... సెంటర్ అట్రాక్షన్ పేజీలో పాఠకుల ప్రశ్నల కి అవకాశం ఇవ్వగలరు. దీపావళి నవ్వుల మతాబుల కోసం వెయిటింగ్.

✦ **బీవీఆర్.,ముంబై**

**హా**స్యానందం అక్టోబర్ పత్రిక చాలా బాగుంది. ప్రవాసాంధ్రులు పోటీలో గెలుపొందిన కథలన్నీ ఒకే సంచికలో ఇవ్వడం బహుశ ఒక్క హాస్యానందం లోనే జరుగుతుందేమో! కథలన్నీ బావున్నాయి. ముఖ్యంగా బొమ్మలు అందంగా ఉండీ, పేజీలు తీర్చిదిద్దిన తీరు సూపర్. ముఖ చిత్రం మీద కార్టూన్ ఎన్ని అర్థాలు స్ఫురింపజేసిందో...గొప్ప కార్టూన్ అది. అలాగే చివరి పేజీలో దేవుడు కనబడడు కార్టూన్ పేజీ కూడా సూపర్. దేవుడెప్పుడే మనతోనే ఉంటాడు అన్న అర్థానికి గొప్ప నిదర్శనం ఈ కార్టూన్. ఇక సెంటర్ అట్రాక్షన్ నిజంగా సెంటర్ అట్రాక్షనే! గుండుగారి సమాధానాలు సూపర్!




✦ **సి.హెచ్.శ్రీకాంత్,కర్నూలు**

**అ**క్టోబర్ హాస్యానందం గెటప్ చాలా బాగుంది. ముఖ్యంగా లోపలి పేజీల డిజైనింగ్ చూడముచ్చటగా ఉండి, ఇదిరా హాస్యానందం అనిపించింది. మీకు అభినందనలు. ఇందులోనే 'సెంటర్ అట్రాక్షన్'లో శంకర్ నారాయణగారి ఫన్ ప్రశ్నలకు, సుదర్శనమ్ గారి పంచ్ సమాధానాలు రెండు కొండలు ఢీ కొన్నట్టున్నాయి. కొన్నైతే చదివేసిన అర్థం ఒకటైతే... మరికొన్ని ఇంటర్నల్ మీనింగ్‌తో అలరించాయి. 'మాటల్లేవ్' కార్టూన్లు బావుంటున్నాయి. ఓన్లీ క్యాప్షన్‌లెస్ కార్టూన్లతో ఒక ప్రత్యేక సంచిక రూపొందించండి. ఇది తెలుగు పత్రిక చరిత్రలో కొత్త ప్రయోగమవుతుంది. మరోసారి మీ కృషికి నా అభినందనలు.

✦ **గాజుల రేణుకాదేవి, ఖమ్మం**

**హా**స్యానందం అక్టోబర్ సంచికలో ప్రచురించిన 'ప్రవాసాంధ్రులు' సబ్జెక్ట్ మీద రాసిన కథలు భిన్నమైన ఇతివృత్తాలతో అన్నీ బావున్నాయి. కార్టూనిస్టులకు ప్రతి నెలా ప్రైజ్‌లతో ఉత్సాహపరుస్తూ... మంచి మంచి కార్టూన్లు అందిస్తున్న హాస్యానందంకు నా ధన్యవాదాలు. గుండు సుదర్శనమ్‌గారి సమాధానాలు తుపాకి 'గుండు'లా మా మనసులోకి దూసుకుపోయి మా మొహం నుంచి నవ్వుల్ని చిమ్మిస్తుంది. సూపర్ సార్! మీ సమయ స్ఫూర్తికి, మీ సెన్సాఫ్ హ్యూమర్‌కి మా హాస్యాభినందనలు.

✦ **టి.వి.శంకర్, విశాఖపట్టణం**

**న**వ్వులతో మా ఇంటిల్లీపాదిని అలరిస్తున్న హాస్యానందానికి ముందుగా మా కృతజ్ఞతలు. ఎందుకంటే మా పిల్లలు పత్రిక రాగానే లాక్కొని మరీ చదువుకోవటం మాకు చాలా సంతోషంగా ఉంటుంది. మేమూ ధైర్యంగా పుస్తకాన్ని వాళ్ళకిచ్చేస్తున్నాం ఎందుకంటే ఎలాంటి అభ్యంతరకరమైన 'వెకిలి' నవ్వులు ఉండవు కనుక!

## డాక్టర్ రామ్ కుమార్ డయాబెటిస్ అకాడమీ మరియు హాస్యానందం నిర్వహించిన కార్టూన్ల పోటీకి జాతీయ అవార్డు

అభినందనలు Congratulations

**ఆర్.ఎస్.ఎస్.డి.ఐ.** రీసెర్చ్ సొసైటీ ఫర్ స్టడీ ఆఫ్ డయాబెటిస్ ఇన్ ఇండియా అనే ప్రముఖ సంస్థ వారు డయాబెటిస్ అవేర్నెస్‌లో ఇన్నోవేషన్ వినూత్న పద్ధతులలో వ్యాధికి అవగాహన కల్పించిన **fefe రామ్ కుమార్ గారికి** ఈ అవార్డు ప్రకటించారు. మధుమేహ అవగాహనలో భాగంగా హాస్యానందం తో కలిసి కార్టూన్ల పోటీ, కథల పోటీ, పేరడీ పాటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకి అనూహ్యంగా స్పందన లభించింది. మధుమేహగ్రస్తులను ఉత్సాహపరుస్తూ ఒక మంచి మెసేజ్ ఇచ్చే విధంగా నిర్వహించిన కార్టూన్ పోటీలకు జాతీయ అవార్డు లభించింది.




హాస్యానందం పత్రిక ప్రింటు, పిడిఎఫ్ మరియు వాట్సాప్ మార్గాల ద్వారా వేల మందికి మధుమేహం గురించి అవగాహన కల్పించారు. కార్టూన్ల ద్వారా ఆలోచింపచేసే మంచి మెసేజ్ లు ఇచ్చిన కార్టూనిస్టులకు హాస్యానందం ఎడిటర్ రాము గారికి డాక్టర్ రామ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# 'పన్'చదార చిలుకలు

'హాస్యబ్రహ్మ' డా॥ శంకరనారాయణ



శ్రమజీవి 'పనిమంతుడు'
యజమాని 'మని'మంతుడు



దేవుడు విషం మింగుతాడు...
జీవుడు విషం కక్కుతాడు!



నాయకుడు పైకి
రావడానికి రెండు మార్గాలు
1. 'దాన'
నాయకుడన్నా కావాలి
2. 'తందానా'
నాయకుడన్నా కావాలి!



ఫోన్ లేకపోతే
'అలో లక్ష్మణా'...
ఫోన్ ఉంటే
'హలో లక్ష్మణా'.



'పిల్ల'గాలి సోకితే
ప్రేమ సహజం!



పళ్ళతోట ఉంటే
అంతా ఫలప్రదమే!



భూ బకాసురులు చేసేవి 'వనభోజనాలే'



బ్యాండ్‌మేళం ట్రూప్ అంతా
సౌండ్ పార్టీలే!



రచయితలకు కాగితాలే
'సీరాస్తులు'




పాలలో నీళ్ళు కలిపితే నీతి!
నీళ్ళలో పాలు కలిపితే అవినీతి!!




పిసినారులకు
'త్యాగనిరోధకశక్తి' ఎక్కువ



పెళ్లినాడు బుట్టలో వస్తుంది
జీవితాంతం మొగుడ్ని
బుట్టలో వేస్తుంది.
ఇది మగువ లక్షణం

*Cartoons: Ramseshu*






# ఫలితాలు



**జ**డ్జిమెంట్ ఇవ్వడం ఎంత కష్టమో కార్టూన్ పోటీ నిర్వహిస్తేగాని తెలియలేదు.


మా నాన్నగారి స్మృత్యర్థం నిర్వహించిన కార్టూన్ పోటీని తమ కార్టూనులు పంపి విజయవంతం చేసిన కార్టునిస్టులందరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు.


పోటీకి వచ్చిన 120 కార్టూనులలో పది ఎంపికచేయడం వల్ల కాలేదు. పోటీ నిర్వహణకు, విజేతల ఎంపికకు విశేషంగా సహకరించి అన్ని విధాల వెన్నంటి నిలిచిన మనసున్న మారాజు మన హాస్యానందం రాము సర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు.


విజేతలందరికి పేరుపేరునా హృదయపూర్వక అభినందనలు.


-వి.నాగ్రాజ్


## ఒకో కార్టూన్‌కి 1000 రూపాయలు బహుమతి





















**ప్రముఖ కార్టూనిస్ శ్రీ వి.నాగ్రాజ్‌గారు, తలిశెట్టి రామారావు అవార్డు2021ను గెలుచుకున్నారు. ఆ అవార్డు కింద వచ్చిన 10,000 రూపాయలు, తోటి కార్టూనిస్ట్‌లను ప్రోత్సాహించాలనే సుదుద్దేశంతో నిర్వహించిన ఈ కార్టూన్‌పోటీలో పాల్గొన్న కార్టూనిస్ట్‌లకు అభినందనలు, బహుమతి పొందిన కార్టూనిస్టులకు శుభాకాంక్షలు!**

**–ఎడిటర్**

# రాజకీయ పోలిట్రిక్కులు

కందర్ప మూర్తి
8374540331

**పంచాయతీ ఆఫీసు దగ్గర వీరాస్వామి టీ దుకాణం నడుపు తున్నాడు. వీరాస్వామికి జాత కాలు సంఖ్యాశాస్త్రం మీద నమ్మక మెక్కువ.**

తన జన్మ నక్షత్రం ప్రకారం తొమ్మిది లక్కీ నంబరని సంఖ్యాశాస్త్ర ప్రవీణులు నవనీతరావు చెప్పడంతో, ఏ పని మొదలెట్టినా తొమ్మిదో తేదీ నాడే ప్రారంభించేవాడు. తొమ్మిది తొలిసంఖ్యతో బోల్డు లాటరీ టికెట్లు కొన్నప్పటికీ ఫలితం కనబడక పోతే నవనీతరావును సంప్రదిస్తే అదృష్ట దేవత కరుణించే వరకు ఓపిక పట్టాలన్నారు.

ఒకసారి ఒక రాజకీయ మీటింగ్‌లో ఎం.ఎల్.ఎ గారు వంద టీలు కావాలని ఆర్డర్ ఇచ్చారు. డబ్బులు తీసుకోకుండా టీలుసప్లై చేస్తే అతని ఉదార గుణాన్ని మెచ్చుకున్నారు.

మరోసారి జాతకచక్ర చకోరంగారు వీరాస్వామి హస్తరేఖల్ని చూసి భవిష్యత్తులో నీకు రాజకీయ యోగం ఉందని చెప్పేరు.

అప్పటి నుంచి తను రాజకీయాల్లోకెళ్లి పెద్ద నాయకుడై, తన తండ్రి నుంచి బలవంతంగా భూమిని రాయించుకున్న రియల్ ఎస్టేట్ గుర్నాథం పని పట్టాలనుకున్నాడు.

నీ రాజకీయ భవిష్యత్ బాగుండాలంటే ముందు పార్టీ కార్యకర్తగా చేరి నీ ప్రతిభతో అంచెలంచెలుగా పైకి ఎదగాలని ఉపదేశం చేసారు చకోరంగారు. అందువల్ల యం.ఎల్.ఎగారి సమక్షంలో పార్టీ కార్యకర్తగా సభ్యత్వం తీసుకున్నాడు.

టీ స్టాల్ నడిపిన తనలా చివర్న 'స్వామి' పేరున్న పళనిస్వామి కుప్పుస్వామి, పెరియస్వామి, నారాయణస్వామి, పెద్ద రాజకీయ నాయకులై పదవులు అనుభవిస్తున్నా రని తెలిసి తనకీ ఆ భాగ్యం ఉందని తెలిసి తెగ మురిసిపోతున్నాడు.

టీ దుకాణాన్ని 'వీరాస్వామి విలాస్'గా మార్చి, టిఫిన్ సెంటర్ నవమి నాడు ప్రారంభించాడు. కష్టమర్ల రాక పెరిగి బిజినెస్ ఊపందుకుంది. సహాయంగా భార్య భాగ్యలక్ష్మిని కూడా రంగంలో దింపేడు.

రాజకీయ కార్యకర్తగా ఎదిగి పెద్ద పద వులు పొందాలంటే ముందు కొంత రాజకీయ పరిజ్ఞానం కావాలని ఓ మిత్రుడు చెప్పగానే... టిఫిన్ సెంటర్ భాధ్యతలు భార్య భాగ్యలక్ష్మికి అప్పచెప్పి తన రాజకీయ భవిష్యత్ కోసం ప్రయత్నాలు మొదలెట్టాడు వీరాస్వామి.


ఆలశ్యం చెయ్యకుండా రాజకీయ పాఠశాల నడుపుతున్న మాజీ సస్పెండు మేయర్ పట్టభద్రంగారి దగ్గర కొన్ని పోలిట్రిక్కులు నేర్చు కోవాలనుకున్నాడు వీరాస్వామి.

"నమస్కారం సార్ !" వినయం ప్రదర్శించాడు.

"ఎవరయ్యా, నువ్వు ?" హాల్లో సోఫాలో కూర్చున్న పట్టభద్రం గారి ప్రశ్న.

" నేను, టిఫిన్ సెంటర్ నడిపే వీరాస్వామిని సార్! మీరు నడుపుతున్న రాజకీయ పాఠశాలలో కొన్ని కిటుకులు, ఎత్తులు నేర్చుకోవాలని వచ్చా. మీ వద్ద శిక్షణ తీసుకున్న చాలామంది ఉన్నత రాజకీయ పదవుల్లో మంత్రులుగా ఉన్నారని తెల్సింది." చేతులు కట్టుకు నిలబడ్డాడు వినయంగా.

"మంచిది! నీ వినయం చూస్తే పైకి వస్తావనిపిస్తోంది. సరే! దక్షిణ తెచ్చావా?" మేయర్ గారి ప్రశ్న.




"పువ్వుల్లో పెట్టి తెచ్చాను కొత్త నోట్లు!" బేగు లోంచి కొత్త కరెన్సీ కట్టలు టీ పాయ్ మీద పెట్టాడు.

"పువ్వుల్లో పెట్టినా... తమల పాకుల్లో పెట్టి తెచ్చినా... అసలు నోట్లేనా?"

"అసలైన రిజర్వ్ బేంక్ విడుదల చేసిన కొత్త నోట్లు సార్ !"

"నరేంద్రమోదీగారి పుణ్యం... ప్రస్తుతం అన్నీ కొత్త కరెన్సీ నోట్లే చలామణి అవుతున్నాయి. పెద్ద నోట్లు పాత బడాలంటే సమయం పదు తుంది. సందట్లో సడామియా అన్నట్టు కలర్ జరాక్స్ నోట్లు వాడుకలో కొస్తున్నాయి." తన సంశయం బయట పెట్టారు మాజీ మేయర్.




"ఆఁ! ఇంతకీ నీ వయసెంత బాబూ?"

"ముప్పైకి అటు ఇటు సార్!"

"ఓకే... ఇంతకుముందు రాజకీయ అనుభవం ఉందా?"

"ఈ మధ్యనే రూలింగ్ ఎం.ఎల్.ఎ గారి సమక్షంలో కార్యకర్తగా సభ్యత్వం తీసుకున్నా!"

"ఏవైనా పోలీసు కేసులు పెండింగులో ఉన్నాయా?"

"ఇంకా ఆ స్టేజీకి రాలేదు. మీ ఆశీర్వాదం ఉంటే అదీ దాటగలనన్న నమ్మకముంది."

"వెరీగుడ్! కృషి చేస్తే పైకి వస్తావు. ఇంకా అభ్యర్థులు వస్తున్నారు. మంచి రోజు చూసి క్లాసులు ప్రారంభిద్దాం. వెళ్లి రా !!"


✦ ✦ ✦

అవినీతి ఆరోపణలతో సస్పెండైన మాజీ మేయర్ పట్టభద్రం గారి రాజకీయ కాలేజీ పేరు– 'పొలిటికల్ పోలీట్రిక్స్'.

పెద్ద హాల్లో విశాలమైన వేదిక.

గోడలకు దేశ వివిధ రాజకీయ పార్టీ నాయకుల ఫొటోలు, రకరకాల పార్టీ జండాలు మధ్యలో కుర్చీలు వేసి ఉన్నాయి.

అనుకున్న శుభ సమయాన కొబ్బరికాయ కొట్టి పొలిటికల్ క్లాసులు ప్రారంభించారు.




ప్రిన్సిపల్ పట్టభద్రంగారు సిలబస్ అంతా నెల రోజుల క్లాసుల్లో పూర్తి చేస్తానని స్వాగతోపన్యాసంలో చెప్పారు.

ఇప్పుడే రాజకీయ రంగ ప్రవేశం చేస్తున్న కార్యకర్తల్ని ఉద్దేశించి–

"చూడండి! రాజకీయాల్లో రాణించాలంటే ముందు వంటి చర్మాన్ని మందం చేసుకోవాలి. ఏ రాజకీయ పార్టీలో ఉంటే ఆ రాజకీయ పార్టీ డ్రెస్ కోడ్ అమలు చెయ్యాలి... నీ కెంత రక్తచరిత్ర ఉన్నా నుదుటున చందనంతో ఎర్రని కుంకుమబొట్టు కొట్టొచ్చినట్టు కనబడాలి. ప్రత్యర్థి పార్టీ వ్యక్తి మీద ఎంత ద్వేషం ఉన్నా ముఖం మీద చిరునవ్వు చిందిస్తూ... వెనక గోతులు తవ్వాలి... రాజకీయాల్లో రాణించాలంటే ఆవేశం పనికిరాదు. నోటి దురద అదుపులో ఉంచుకోవాలి. అతి వినయం వికటించొచ్చు. రాజకీయ పెద్దల పాదసేవ చేసినా మీడియా కంట పడకుండా చూసుకోవాలి. జాగ్రత్త సుమా!

మరొక ముఖ్య విషయం... రాజకీయాల్లో నేతగా ఎదగాలంటే ఎప్పుడు చురుకైన కుర్రాళ్లని వెంట తిప్పుకుంటూ వైద్య శిబిరాలు, అన్నదానాలు, పర్వదినాల్లో దేవుడి ఉత్సవాలు నిర్వహిస్తూ, ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే అక్కడికి చేరుకుని బాధితుల్ని పరామర్శించాలి. మరేదైన దుర్ఘటన జరిగినా

మన సానుభూతి కనబర్చాలి.

ఇలా పబ్లిక్‌లో మన పరపతి పెంచుకోవాలి. నేతల పుట్టిన రోజులపుడు రక్తదాన శిబిరాలు, వృద్ధాశ్రమాల్లో పళ్లు స్వీట్లు పంచాలి. ముందు కొంచం చేతి చమురు వదిలినా... తర్వాత చందాల రూపంలో సమకూర్చుకోవచ్చు.

పాదయాత్రలో కనబడిన ఆడా మగా వ్యక్తుల వయసును బట్టి పెద్దమ్మ, పెద్దయ్య, అన్నా, తంబీ, అక్కా చెల్లీ... లాంటి బంధుత్వాలు కలిపి ప్రాంతీయ సానుభూతి కనబర్చాలి.

స్మార్ట్ మొబైల్ ఫోన్ ఎప్పుడు చేతిలో ఉంచుకుని, చేతి మణికట్టుకి కడియం లేదా ఎర్రదారం ఉండి ఎవరితోనో మాట్లాడుతున్నట్టు బిజీగా కనబడాలి. పోరగాళ్లకు మందు పార్టీలకు జల్సాలకు చిల్లర విసురు తూండాలి.

నేతలతో పాటు ఫ్లెక్సీల మీద లోకల్ న్యూస్ పేపర్లలో మన ఫోటో కనపడాలి. అధిష్ఠానం దృష్టిలో పడాలంటే ఈ కిటుకులు అమలు చెయ్యాలి. పబ్లిసిటీ కావాలంటే మీడియా వాళ్లని మంచి చేసుకుని సాయంకాలం పార్టీలు ఏర్పాటు చెయ్యాల్సిందే.

చాటుమాటు దందాలు ఎన్ని చేసినా బయట పడకూడదు.

ఏ ఎండకా గొడుగు అన్నట్టు ఏ రాజకీయ పార్టీలో చేరితే ఆ పార్టీ కండువా మెడలో వేసుకోవాలి. పరిస్థితులు అవసరాన్ని బట్టి ఎన్ని కండువాలైనా మార్చుకోవచ్చు. ప్రత్యర్థులుగా ఉన్నప్పుడు తిట్టుకున్నా ఒకే పార్టీలో కలిసి ఉన్నప్పుడు ఆలింగనం చేసుకోవాలి. అవసరాన్ని బట్టి రాజకీయ జీవితాన్నిచ్చిన పార్టీకి వెన్నుపోటు పొడిచినా తప్పు కాదు. కుటుంబ సభ్యులు పోలీసుకేసుల్లో ఇరుక్కున్నప్పుడు పాత పరిచయాలు ఉపయోగించుకోవాలి. ప్రాంతీయ పోలీసు స్టేషన్ స్టాఫ్‌తో టచ్‌లో ఉండాలి.

రాజకీయ మీటింగుల్లో స్టేజి మీద మాట్లాడేటప్పుడు... ప్రెస్ కాన్ఫరెన్సులు జరుగుతున్నప్పుడు ప్రత్యర్థుల నుంచి చెప్పులు, రాళ్లు, ఖాళీ వాటర్ బాటిల్సు పడినా గాబరా పడకూడదు.

వ్యక్తుల దిష్టిబొమ్మలు దహనం జరిగినా లైటుగా తీసుకోవాలి.

కోపంలో ఎవరైనా దుర్భాషలాడినా కళ్లు, నోరు తెరిచి చెవులు మూసుకోవాలి.

ఎన్నికల సమయంలో ఓట్లకోసం మురికి వాడల్లో చీపురు పట్టాలి. చీమిడిముక్కుతో రోతగా ఉన్న చిన్నపిల్లలు బట్టల మీద మూత్రం పోసి ఖరాబు చేసినా ముఖం మీద చిరునవ్వు కనబర్చాలి. గుడిసల్లో ముసలి అవ్వల్ని చేతులు పట్టుకుని యోగక్షేమాలు అడిగి పరామర్శ చెయ్యాలి. ముసలి తాతలకు నోట్లో పొగాకు చుట్ట లేక బీడీ పెట్టి నిప్పు వెలిగించాలి.

బార్బర్ షాపులో మాసిన గెడ్డం గీకుతూ ప్రెస్ కెమేరాలకు పోజు లివ్వాలి.

మౌలిక సదుపాయాలు అంటే మంచినీళ్లు, రోడ్డు, మురుగుకాలువలు వంటివి అమలు జరిగినా లేకపోయినా వాగ్దానం చెయ్యాలి.


రాజకీయాల్లో పెట్టిన పెట్టుబడికి తరాలకు సరిపడా సంపాదించుకోవాలి. ఏదైనా నేరం జరపాలన్నా మన చేతికి మట్టి అంటకుండా చూసుకోవాలి. దొరికిన రాజకీయ పదవిని సద్వినియోగం చెయ్యాలి. విపక్ష రాజకీయ నేతలతో టచ్‌లో ఉంటూ సమయం వచ్చినప్పుడు జంప్ చెయ్యాలి.





ఎంత బ్లాక్ మనీ కూడబెట్టినా సింపుల్ గా కనిపించాలి. ఒక రాజకీయ నాయకుడిగా అంచలంచలుగా పదవిలో ఎదగాలంటే నేను నేర్పబోయే రాజకీయ పాఠ్యాంశాల్లోని నియమ నిబంధల్ని పాటించాలి.


"బాబూ... వీరాస్వామి! బెస్టాఫ్ లక్! మనోకార్య సిద్ధిరస్తు!!"

# దీపావళి నవ్వులు



ఈ సారి దీపావళి బోనస్ క్రింద
ఇది ఉంచుకోయ్ రాజూ..!!
SALES
చక్రవర్తి


మరి నువ్వు హోలీకి..వద్దు వద్దన్నా
రంగు విసిరావుగా..??
ఢాం
చక్రవర్తి


సినిమాల్లోలాగా వత్తి పళ్ళతో పీకేస్తే బాంబు
ఎలా పేలిస్తారండీ?!
విస్సు బాబు
ప్రఖ్యాత విలన్


ఈ ఏడాది నాకు
అగ్ని గండం వుందట
అందుకే దీపావళి
చేసుకోవట్లేదోయ్


అమ్మయ్య! నువ్వే వచ్చేసావా?! ఇప్పుడే
నీ కోసం పైకెళ్దామనుకుంటున్నా!!
స్వాగతం
నరకం


దీపావళి పటాసులకి -
శానిటైజర్ పూసింది..
నువ్వేనా???
తుస్సు
Nani

# బట్టతల కేశవరావ్

కంచనపల్లి ద్వారకనాథ్
9985295605


**బట్టతల మేధావులకు వుంటుం దంటారు... అది ఎంతవరకు నిజమో తెలియదుగాని సోక్రటీస్, నెహ్రూ, సర్దార్ పటేల్, రాధాకృష్ణ, పీవీ నర శింహారావు లాంటి వాళ్ళ చిత్రపటాలు చూసినపుడు మాత్రం నిజమేనేమో అనిపిస్తుంది.**

కానీ అరవై సంవత్సరాలు పై బడిన కేశవరావ్‌కి ఒకప్పుడు నల్లగా నిగ నిగ లాడే వత్తైన జుట్టు ఇప్పుడు ఊడిపోయి కేశాలు ఊడీ కనుబొమలు కొంచం నెరసిన కేశవరావుగా మార్పు చెందాడు.

కేశవరావ్‌కి ఉన్న నిత్య ఏకైక మానసిక బాధ తలపై జుట్టు ఊడి పోయిందని. తల గురించి ఆలోచించినప్పుడల్లా కొద్దిగా తలనొప్పి గూడా వచ్చేది. తనకున్న మానసిక బాధకు ఏ జండూబామో,తలపై వెంట్రుకలు మొలచే తైలమో రాసినా అవి పని చేస్తాయా... పాడా? రాసుకునే వాళ్ళ పిచ్చికాకపోతేను...అని సర్ది చెప్పుకునేవాడు.

కేశవరావ్ ఏ పత్రికనో, టీవినో చూస్తూన్నప్పుడు వాటిలో కనపడే బొమ్మల్లో అమితాబచ్చెన్, చిరంజీవి, నాగార్జునా లాంటి వాళ్ళ క్రాపిం గులు చూసి వీళ్ళందరికి ఇంత వయస్సు వచ్చినా జుట్టు ఊడిపోలేదని తన బాధనంతా పక్కన ఎవరైనా వుంటే వాళ్ళతో పంచుకునేవాడు.

కేశవరావ్ ఇంటికి స్నేహితులు, బంధువులు ఎవరైనా వచ్చినా వాళ్ళ తలలు పరిశీలించి తనలో తాను ఈ బట్టతల నాకే రావాలా?... నా కర్మ అని అనుకునేవాడు .



ఇలా తనను అంటి పెట్టుకున్న మానసిక బాధ వున్నా తనపని తాను చేసుకుని పోతుండే వాడు. బజారుకు పోయినప్పుడు ఎవరైనా పెద్దాయనా, తాతయ్య అని పిల వడం కొంత ఇబ్బంది, మనస్సుకు కాస్త కష్టమనిపించినా అలవాటు చేసుకోవడం తప్పనిసరి అయింది.

ఒక రోజు రోడ్డు పై కేశవరావ్ ముందు పోతున్న వత్తైన జుట్టు వాడిని చూస్తూ తన పాత రోజులు గుర్తు తెచ్చుకుని పరధ్యానంలో నడుస్తూ వెళుతుండగా ఒకడు బైక్ పై స్పీడ్‌గా రాంగ్‌రూట్‌లో వెళ్ళడమే కాక...

“ఒరేయ్! టాం! పుర్రె... ఇంట్లో చెప్పే వచ్చావా?” అని అరుస్తూ కేశవరావ్‌ని రాసుకుని వెళ్ళాడు. పాపం కేశవరావ్‌కి అదృష్టం కొద్ది ఏమి కాక పోగా వెళుతున్న వాడి వైపు అలానే చూస్తూ ఉండి పోయి కొంత సేపటికి తేరుకుని ‘రాంగ్ రూట్లో వచ్చింది కాక నన్నే పిచ్చి కూతలు కూస్తాడా? వెధవ!...ఈ బట్టతల వల్లే కదా ఇదంతా! నా కర్మ!” అనుకున్నాడు.

ఒక్కొక్కసారి పని మీద పోస్టాఫీసుకో, బ్యాంకుకో వెళ్లి క్యూలో నిలుచున్నపుడు, కేశవరావ్‌ని చూసి కొందరు పాపం పెద్దాయన మీరు ముందు వెళ్ళండి అని కౌంటర్ వద్దకు పంపేవారు. షేర్ ఆటోలో వెళుతున్నప్పుడు పెద్దాయన మీరు సీటులో కూర్చోండి అని వాళ్ళు చెక్కపై కూర్చునేవాళ్ళు.

కేశవరావ్ మనవడికి అన్నప్రాశన చేయడానికి నిశ్చయించారు. ఆ శుభకార్యానికి బంధువులు, స్నేహితులు అందరినీ ఆహ్వానించారు. కార్యక్రమం పూర్తి అయ్యి, అందరూ భోజనాలకు కూర్చున్నారు. అరిటా కులు వేసి ఒక్కక్క సాదకం వడ్డిస్తున్నారు. పంచభక్ష పరమాన్నాల వాసనలు ఘుమఘుమ వస్తున్నాయి.


ఇంతలో పిల్లలు విస్తట్లో చెయ్యి పెట్టబోవడం గమనించిన ఒకతను– “ఎవ్వరూ విస్తరి ముట్టవద్దు!” ఇక్కడున్న వారందరిలో పెద్ద మన కేశవ రావ్ విస్తరి ముట్టిన తర్వాతే అందరూ ఆరగించాలి!” అని అనగానే అందరూ ఆగిపోయారు.

అన్నీ వడ్డించడం పూర్తి అయ్యాక కేశవరావ్ విస్తట్లో చెయ్ పెడుతూ అందరినీ ఒకసారి చూసి ఆలోచన లో పడ్డాడు.

‘నేను పెద్దవాడిని నన్ను ఇంత మంది గౌరవిస్తున్నారు. ఇంత కంటే కావలసినది ఏముంది? నెత్తిన జుట్టు లేక పోయినా.’ అని తన మేధస్సుతో మెదడు మార్చుకుని, ఆరోజు నుండి ఊడిపోయిన జుట్టు గురించి ఆలోచించ కుండా పెద్ద మనిషిలా హాయిగా హుందాగా బతక సాగాడు కేశవరావ్.







# సెల్ఫీ



నన్నుగన్న తల్లిదండ్రులు శ్రీ వాసం గంగాధర్, సరోజిని పాదాలకు, నా గురువులందరి పాదాలకు వందనం.

2009 డిసెంబర్ నెల ఆంధ్రభూమి మాసపత్రికలో ప్రచురితమైన కార్టూనుతో ప్రారంభమైన నా కార్టూన్ ప్రయాణం, నా తొలి కార్టూన్ గురువు శ్రీశ్రీగద్దె శంకర్ సర్, శ్రీకళాసాగర్ ఎల్లపు గారి ప్రోత్సాహం, నాకు హాస్యానందం మాసపత్రిక పరిచయంతో ఇప్పటిదాకా తెలుగులో వెలువడే అన్ని అచ్చు, అంతర్జాల పత్రికల్లో 6000 కార్టూనులు అచ్చుకి నోచుకున్నాయి.

2012 సంవత్సరంలో హాస్యానందం మాసపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి తెలుగు కార్టూనిస్ట్ తలిశెట్టి రామారావుగారి జన్మదినం పురస్కరించుకొని నిర్వహించిన కార్టూన్ పోటీల్లో నాకు ప్రోత్సాహక బహుమతి వచ్చింది మొదలు నన్ను హాస్యానందం మాసపత్రిక చంకనెత్తుకుని ఎన్నో మైలు రాళ్లు దాటించింది.

ఆరుసార్లు తలిశెట్టి గారి ప్రోత్సాహక బహుమతి, ఒకసారి తలిశెట్టిగారి మొదటి బహుమతి, హాస్యానందంలో నిర్వహించిన అనేక కార్టూను పోటీల్లో బహుమతులు... www.gotelugu.com అంతర్జాల మాసపత్రిక పోటీల్లో తృతీయ,ద్వితీయ,ప్రథమ బహుమతులు, మల్లెతీగ పత్రిక పోటీల్లో ద్వితీయ, తృతీయ, ప్రోత్సాహక బహుమతి, కార్టూనిస్ట్ శ్రీ పద్మక్కయ్య గారి కార్టూన్ పోటీలో ప్రథమబహుమతి, జాతీయ స్థాయి కార్టూన్ పోటీల్లో మూడుసార్లు కన్సోలేషన్ బహుమతులు అందుకున్నాను.


ఇవే కాకుండా 2018 శాసన సభ ఎన్నికల్లో ఓటరు జాగృతి కోసం చేసిన ప్రచారంలో భాగంగా నేను వేసిన కార్టూనులు జగిత్యాల జిల్లాలో ఊరూరా హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు జిల్లా కలెక్టర్ శ్రీ శరత్ గారు.

2016 సంవత్సరంలో సర్వశ్రీ ఎం.ఎస్.రామకృష్ణగారు, సరసిగారు, బాచిగారు, లేపాక్షిగారు, బండిరవిందర్ గారు, మహామహులైన కార్టూనిస్టుల సరసన నా కార్టూనులు చేర్చి అన్నగారు శ్రీ అన్నం శ్రీధర్ బాచిగారు ప్రోత్సాహంతో మాదాపూర్ ఆర్ట్ గాలరిలో ఏర్పాటుచేసిన కార్టూనుల ప్రదర్శనలో నా కార్టూనులు ప్రదర్శించడం నా జీవితకాల సాఫల్యం.


కార్టూనిస్టుగా నా ప్రయాణంలో గురువులు శ్రీజయదేవ్‌బాబు గారు నన్ను ఆశీర్వదించి చేయిపట్టి నడిపించారు.










కార్టూనిస్టు మిత్రుల ప్రోత్సాహం, సలహాలు, సూచనలు మార్గనిర్దేశనంలో నా కార్టూనుల ప్రయాణం సాగుతోంది.

నా కార్టూనులు ప్రచురించిన, ప్రచురిస్తున్న పత్రికల సంపాదకులకు అందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదములు.


నా మొదటి కార్టూన్ పుస్తకం మా ఇంటి, మాతృపత్రికలో రావడం నా జీవితం ధన్యం.


హాస్యానందం పత్రికను ప్రేమించి, పూజించి, పాలిస్తున్న సంపాదకులు శ్రీ రాము సర్ మీకు వేనవేల వందనములు. మీకు ఎన్ని కృతజ్ఞతలు చెప్పినా తక్కువే.
ఒక్క మాటలో చెప్పాలంటే నా కార్టూనుల కర్త నేనైతే కర్మ క్రియ రాము సర్.
ఆయన లేకుండా నేను మాత్రమే కాదు తెలుగు కార్టూనిస్టులలో చాలామంది ఎప్పుడో కనుమరుగైపోయేవారు.

హాస్యానందం పత్రిక నాలాంటి ఎన్నో కార్టూను పక్షులకు ఆవాసం కల్పిస్తున్న కల్పవృక్షం. ధన్యోస్మి రాము సర్.

**-వి.నాగ్రాజ్**




అమ్మా! ఇటు తిరుగుతారా!
ఫోటో తీస్తాను!
వేల రూపాయలు పోసి
బ్లౌస్ బ్యాక్ డిజైన్ చేయించుకుంది
దాచుకోవడానికా...! తీయవయ్యా ఫోటో!


అబ్బే మేం తెలుగువాళ్ళమేనండి
ఈజీగా ఉంటుందని
రాం మూర్తిని రామ్
భూదేవిని భూ..
కృష్ణమూర్తిని క్రిష్
లక్ష్మీదేవి లక్కీ అని చెప్పాను
నాగ్రాజ్




షూ...! బాగా ఆకలిగా ఉన్నట్టుంది, ఈ నగరంలో.. తిండి దొరకక ఎన్ని రోజులైందో పాపం..!
మే... మే...
నాగ్రాజ్


I LOVE U...
I LOVE U TOO...
నాగ్రాజ్



IN FUTURE
Oxygen Zone
నాగ్రాజ్



BOOK
నాగ్రాజ్





రంభ, ఊర్వశులను పంపకుండా...,
తపోభంగం ఎలా... కల్గించాలా....
అనుకున్నా...
మంచి ఉపాయమే
చేశారు...!
నాగ్రాజ్.



పనిఒత్తిడి వల్ల మనం వెళ్ళలేక పోయినా...,
అత్తయ్యగారి అంతిమయాత్ర ఆన్‌లైన్‌లో
చూడగలిగాం..! టెక్నాలజీ ఎంత గొప్పదో...,
కదండీ...?!
NEW YORK TIMES
నాగ్రాజ్.



సిటీలో సుఖంగా బతకొచ్చని వచ్చాంగాని బావా.. గడ్డి దొరక్క ఎప్పి రాజుల్తోంది బావ.. ఎల్లాగైనా మనూరు ఎల్లిపోదాం... పద
నాగ్రాజ్


ఈ ఇంట్లో నుండి "గాడిద కొడుకా" అనే మాటలు వినిపిస్తున్నాయి, తప్పిపోయిన నా కొడుకేమోనని నా అనుమానం.
నాగ్రాజ్





హుర్రే...!!
నాగ్రాజ్.



నా పిల్లలు బంగారంరా.., ప్రేమా.., దోమా.. అని తిరిగే రకం కాదు..!
నా పిల్లలూ..అంతే..!
ఛీ...!! ఆ పక్క మా నాన్న
ఈ పక్క మా నాన్న
నాగ్రాజ్





పోలింగ్ బూత్
మీ ఓటు నాకే...


ఎవరికంటా పడొద్దని ఇంత రిస్కు తీసుకుని ప్రేమించుకోవడం అవసరమా..విశ్వే..



మీకు నామీద ప్రేమే ఉంటే
దీని మీద నా వయసు రాయించే వారా?
నన్ను వెక్కిరించాలనే ఇలా చేసారు!
Birth day


మీ వశీకరణ తెలివి తెల్లారినట్టే ఉంది.., పనిమనిషిని
తెమ్మంటె వీటిని వశం చేసుకుని తెచ్చారేంటండీ...



తాతల కాలం నాటి ఐడియాలు వదిలేయవే
అప్డేట్ అవ్వు...! ఇదిగో...,
అమెజాన్‌లో ఆర్డర్ చేసా...
మినరల్ వాటర్....





ఎన్నిసార్లు హోమములు చేస్తే మాత్రం, ఓటుకి రెండువేలు ఇచ్చానయ్యా,
అయినా ఓడించారు, ప్రజల్లో నిజాయితీ లేదయ్యా
చచ్చిపోయింది.



ఓటు



యాభై వేలు పోసి నిన్ననే కొన్నా... కొత్త వెర్షన్!
ప్రతివాడి కన్ను దీనిమీదే..., దిష్టి తగలకూడదని...!!


ఆ అమ్మాయి నీకు "రాఖీ" కట్టలేదుగా.., ఎందుకురా మరి ఏడుపు....!!!
మా తమ్ముడికి కట్టింది రా...!!!


వంటలు అద్భుతంగా ఉన్నాయండి..., సండే కదా ఆఫీస్ ఎలాగు లేదు..! సాయంత్రం దాక ఉండి మరోసారి తిని వెళ్తాం..!!


అతివృష్టి, అనావృష్టిలు కలిగించకుండా నా బిడ్డల్ని రక్షించు


వర్షాలు పడవేమో, మనిద్దర్ని పట్టుకెళ్ళి
పెళ్ళి చేస్తారేమోనని, హడలి చస్తున్నాను తెల్సా



ఫ్రీగా అప్పివ్వడానికి నేనేమన్నా స్వచ్ఛంద సంఘ
సేవకుడ్ననుకున్నావా.., సగటు మనిషిని. తియ్యావయ్యా
బాబ్బు...!!




THE BEST EVER FOOLS
VOTER
VOTER
VOTER
1
2
3


HEAVY
TEMPERATURE



ఈ చీరల పాటీలన్నీ
ఫేస్‌బుక్ లాగ పెడుతాను, ఏ చీరకి
లైకులు ఎకువ వస్తే అదే...
తీసుకుంటూ...!!!


అమ్మా.. నాన్న స్వాతంత్ర్యాన్ని అమ్ముకున్నాడే
ఓటేయడానికి డబ్బు తీసుకున్నాడు.







తెలుగు భాషని
రక్షించండి
9440339098




Nagraj



బంగారు నగలు, పట్టు-చీర కట్టుకుని ఫంక్షన్‌కి వెళ్తున్నాం కదండీ.... అందరి కళ్ళు మన పైనే ఉంటాయి!
దిష్టి తగల కూడదనీ.....
నాగ్రాజ్



బంగారు నగలు ఎలాగు కొనరు గాని..., ఒకసారి నగల షాపు కెళ్ళి, తనివి తీర నగలన్నీ చూసి వద్దాం.., రండి..!
నాగ్రాజ్.




వాళ్ళ అత్తా మామల్ని వృద్ధాశ్రమంలో వేశారంట.., తను
ఆఫీసు నుండి వచ్చే వరకు పాపని
చూసుకుంటారా గా... మనిషికే.., మనిషి
సాయం అంటుందండీ...





మేడిన్ చైనా సర్..! వాడ్డానికి
కాదు. కాళ్ల కింద వేసి తొక్కడానికి
ఒకటి తీసుకొండి సార్...!
చైనా వ్యతిరేకి
MADE IN CHAINA DOOR MAT


నాకు చిర్రెత్తితే
పేల్చి పడేస్తా జాగర్త
ఓసోసోస్....
నేను పేలాలంటే
నువ్వే ముందు కాలాల
గుర్తుంచుకో..!



ఈ నాయకులు మందు కనిపెట్టడానికి ఇష్టపడని ఒకే ఒక రోగం
పేదరికం బిడ్డా...!
నాగ్రాజ్


Nagraj





కరోనా మరణం కాదురా !
ఆకలి...!
నాగ్రాజ్



నేను ఇల్లు వదిలి పోతానని బ్యాగు సర్దుతుంటే... ఆగమని బతిమాలకుండా చేతులు కట్టుకుని నిలబడతారా..?
నాగ్రాజ్


ఉదయానికి మీ అన్నయ్య ఫోంట్లాతేరు, పిల్లలేమో ఎగ్‌బుర్జీ
కావాలని ఒకటే గొడవ, రెండు ఎగ్స్ చే బదులివ్వ
వదినా.., నేను పెట్టాక ఇచ్చేస్తా..!!!


నెట్ వాడుతుంటే..ఫోన్ వేడెక్కి చురు... మంటుంది.
మీ చొక్కా నలిగిందన్నారుగా..., ఇలా ఇవ్వండి..
దీంతో ఐరన్ చేస్తా...
CT4U171007
WWW.TELANGANA4U.COM




దీన్ని చూసినప్పుడల్లా భయంతో
చచ్చిపోతున్నా!
కాపాడు దేవుడా!



ఈ మనుషుల అకృత్యాలు
నేను చూడలేను...,
ఆ ఛానల్ మార్చవే...!!


అమెరికా అత్తయ్యగారి కాళ్ళకి పసుపురాస్తుంది,
వాయనం వాట్సాప్ చేస్తుందంట తాతయ్యా


తాగునీరు




బయట బోర్డుపైన నా ఫోన్‌నంబరు రాయించుకుంటే విన్నావా,
"మీ వాకిట్లో నిలబడ్డాను ధర్మం చేయండమ్మా..!" అని
ఎవడో వాట్సాప్ చేసాడు చూడు...


పెళ్ళి భోజనానికి వెళ్తూ హోటల్లో భోజనం బాగుందంటూ.... శెబుతో...?!
పెళ్ళికి పిల్చిన వారికి తలా వెయ్యి రూపాయలిచ్చి హోటల్లో తినమన్నారమ్మా, భోజనాలు పెట్టే ఓపిక లేకా...!!

# తర్కారావు కథలు



గంగాధర్ వడ్లమన్నాటి-9908445969

## హమ్మయ్య కథ దుఖాఃంతం అయింది

**తర్కారావు ప్రింటింగు ప్రెస్సు ఓనరు. జీతం పెంచమని అతని కింద పనిచేసే సుబ్బారావు ఎప్పుడొచ్చినా... అతనికి ఓ కథ చెప్పి... దాని ముగింపు చెప్తే జీతం పెంచుతానంటుంటాడు. ఇప్పుడు కూడా ఓ కథ చెప్పడం ప్రారంభించడంతో... సుబ్బారావు వినసాగాడు-**

తర్కారావ్ కాస్త గొంతు సవరించుకుని-

"మధు, వాళ్ళ బాబాయ్ వంక కాస్త తత్తర బిత్తరగా చూస్తూ, "ఏంటి బాబాయ్ నువ్వు! ఎంత హాస్య రచయితవైతే మాత్రం, నీకిది ఏమైనా బావుందా చెప్పు!" అన్నాడు చెవిలో గుసగుసగా.

ఆ మాటలకి వాళ్ళ బాబాయ్ శేఖరం, కాస్త చిరాగ్గా...

"అబ్బా!... చెవిలో జోరిగలా పోరేస్తున్నావ్! ఇప్పుడు ఏమైందనీ..." అడిగాడు... ముక్కు గోక్కుంటూ.

ఆ మాటలకి మధు తుళ్ళిపడి, "ఏమైందేంటి బాబాయ్! ఓ పక్క పిన్ని పోయింది. నువ్వేమో ఈ సమయంలో ఇలా హాయిగా కాలూపుతూ కూర్చుంటే చూసేవాళ్ళకి ఏవన్నా బావుంటుం దా చెప్పు!" మళ్ళీ చెవి కొరికేసాడు మధు.


అతని వైపు సూటిగా చూస్తూ-

"ఏం చేయన్రా! ఎంత ఏడ్చి తగలడదావన్నా ఏడుపు వచ్చి చావడం లేదు సరికదా... ఏదో తెలియని ఉత్సాహం పైకి తన్నేస్తోందంటే నమ్ము" అన్న శేఖరం వైపు మధు అసహనంగా చూస్తూ-

"ఛ! ఛ!!.. ఏంటి బాబాయ్ ఈ సమయంలో ఆ మాటలు?" అన్నాడు.

ఆ మాటలకి శేఖరం కాస్త చిటపటలాడి పోతూ-

"నీకలానే ఉంటుందిరా... మొన్న కూర గాయలు తీసుకురాను అని నేను అన్న ఒక్క




మాటకి, మీ పిన్ని నా పొట్ట మీద పెట్టిన వాత ఇంకా అలానే ఉంది చూడు!" అంటూ చొక్కా ఎత్తి చూపించి... "ఇది కాక వీపు మీద కూడా మరో రెండు ఉన్నాయి... అసలు మీ పిన్ని ఇప్పుడు అలా చచ్చిపడుంది కానీ, బతి కున్నప్పుడు రోజూ నన్ను చంపుకు తినేదంటే నమ్ము. ఓ వారం క్రితం అట్లకాడతో పెట్టిన వాత..." అని శేఖరం ఏదో చెప్పేంతలోనే మధు అడ్డుపడి, "పోన్లే బాబాయ్! కనీసం విషాద వదనమైనా పెట్టు!" చెప్పాడు గుస గుసగా.

ఆ మాట వింటూనే తెల్ల మొహం వేసిన శేఖరం, "అబ్బే ప్రయోజనం లేదురా! ఆల్రెడీ ప్రయత్నించాను. నా వల్ల కాదురా. కావాలంటే గ్లిజరిన్ లాంటిదేమైనా ఉంటే చూడు!" చెప్పాడు శేఖరం బిత్తర మొహంతో.

దాంతో ఓ క్షణం తీక్షణంగా ఆలోచించిన మధు, "సరే బాబాయ్! నా దగ్గర ఓ ఐడియా ఉంది!..." అంటూ శేఖరం చెవిలో ఏదో చెప్పాడు.

అంతే! ఆ మరుక్షణం శేఖరం నెత్తి కొట్టు కుని, గుండెలు బాదుకుంటూ, గుక్కపట్టి ఏడ్వ సాగాడు.

అందరూ భార్యంటే ఎంత ప్రేమ అంటూ అతని కళ్ళు తుడిచి, వీపు నిమిరి మరీ ఓదార్చారు.

ఇప్పుడు చెప్పు సుబ్బారావ్! మధు అతన్ని ఏడిపించడానికి గాను అతను చెప్పిన ఐడియా ఏమై ఉంటుందీ?" అడిగాడు తర్కారావ్

"ఏవుంది సార్! ఏ తొడపాశమో పెట్టుకో మనుంటాడు. అంతేనా సార్?!" అడిగాడు నమ్మకంగా.

"కాదయ్యా సుబ్బారావ్! మధు చెప్తుండగానే ఏడుపు మొదలెట్టాడని చెప్పాను కదా! అసలు, శేఖర్ ముఖంలో బాధ కనిపించడానికి గాను, మధు అతని చెవిలో చెప్పిన సలహా ఏంటంటే, పిన్ని బతికి లేచి వచ్చి, నీ పక్కన కూర్చున్నట్టు ఊహించుకో బాబాయ్ అని! మధు చెప్పీ చెప్తుండగానే శేఖరం భయంతో ఒక్కసారిగా తుళ్ళిపడి, వల వలా కన్నీరు కారుస్తూ బోరున ఏడ్చాడు. కథ దుఖాఃంతం అయినందుకు మధు హమ్మయ్య అనుకున్నాడు...

అదీ అసలు సంగతి. నువ్వు కనీసం దగ్గరగా కూడా చెప్ప లేకపోయావు... కనుక, ఈసారి కూడా నీ జీతం పెంచడం జరగదు" అని తర్కారావ్ చెప్పడంతో...

"మీ తర్కం మీదే కానీ, నా తరపు అర్థం చేసుకోరు కదా!" అనుకుంటూ, అక్కడినుండి కదిలాడు సుబ్బారావు.

# సహకారం

జి.రంగబాబు, 9440190669

**రా**జారావు ఈ మధ్య సాహితీ సేవ ఎక్కువగానే చేస్తున్నాడు. ఖాళీ దొరికినప్పుడల్లా పాత పుస్తకాలు ముందేసుకుని చదవడం, సాహిత్య సభలకు వెళ్లి రచయితలు చెప్పిన విషయాలు వినడం చేస్తున్నాడు. వారి ప్రసంగాలకు స్ఫూర్తి పొంది చిన్న చిన్న కథలు రాయడం మొదలు పెట్టాడు. వాటిని పత్రికలకు పంపితే వాళ్ళు ప్రచురించడం, పారితోషకంగా ఎంతో కొంత పంపడంతో ఇదేదో బాగుంది అనుకుని పెద్ద కథలు రాయడం మొదలు పెట్టాడు.

ఇంకా అతనికి తనివి తీరక ఎలాగైనా ఒక నవల రాసి అందరిచేతా శభాష్ అనిపించుకోవాలనే కోరిక కలిగింది. ఆ ఆలోచన వచ్చిందే తడవుగా ఆచరణలో పెట్టేశాడు.

నెల తిరక్కుండానే నవల తయారై పోయింది. పత్రికకి పంపితేవాళ్ళు 'మినీ నవల' శీర్షిక న ప్రచురించారు. పారితోషికమూ ముట్టింది.

రాజారావు ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఓ యాభై కాపీలు కొని ఆఫీసులో అందరికీ పంచాడు.

"నువ్వు గొప్ప కథకుడివే కాదు... నవలాకారుడివి కూడా. ఇంకా గొప్ప గొప్ప నవలలు రాయాలి." అన్నారు.

"చాల్లే ఆపండ్రా! ఒక్క నవలకే గొప్పవాణ్ణి అయిపోతానేంటి? మీ ప్రోత్సాహం ఉంటే



ముందు ముందు అవుతానేమో... ఈ శుభ సందర్భంలో సాయంత్రం మా ఇంట్లో మీ అందరికీ టీ పార్టీ ఇద్దామనుకుంటున్నాను. మీరంతా తప్పకుండా రండి. మర్చి పోవద్దు." అన్నాడు.

ఒప్పుకున్నారంతా.

సాయంత్రం ఐదు గంటలకల్లా అందరూ వాలిపోయారు.

రాజారావు వారందరికీ స్వీట్లు, ఫలహారాలు ఎరేంజ్ చేశాడు. చక్కటి కాఫీ కూడా అయ్యాక మళ్లీ పొగడ్తలు అందుకున్నారు.

రాజారావు బదులిస్తూ "ఇదంతా మీ ప్రోత్సాహమే. అయితే నేను మీకో విషయం చెప్పాలి. ఈ నవల రాయడానికి ఒక వ్యక్తి సహకారం మాత్రం పూర్తిగా ఉంది..." అన్నాడు.

"చెప్పు... చెప్పు... ఎవరా వ్యక్తి?" అడిగారు కుతూహలంగా.

"ఆ వ్యక్తి ఎవరో కాదు... నా భార్య! నా అర్ధాంగి... నా శ్రీమతి కావేరి! ఆమె సహకారంతోనే నేనీ నవల పూర్తి చేయగలిగాను... ఈ సందర్భంగా ఆమెకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను." అన్నాడు.

"అయితే తప్పకుండా ఆమెను అభినందించాల్సిందే..." అంటూ రాజారావు భార్య కావేరిని పిలిచి అభినందనలు తెలిపారంతా.

వాళ్లు వెళ్లిపోయిన వెంటనే కావేరి రుసరుసలాడుతూ వచ్చి భర్త రాజారావు నుద్దేశించి–

"మీకేమయినా మతిపోయిందా? మీరీ నవల రాసిన నెల రోజులూ నేనింట్లో ఎక్కడున్నాను? మా చెల్లి పెళ్లి కుదిరిందని తెలిసి పెళ్ళి పనుల్లో సాయం చెయ్యడానికి నేను మా పుట్టింటికి కదా వెళ్ళాను...మరి మీరేంటి నేనే సహకరించానని అంటున్నారు? నాకేం అర్థం కావటం లేదు..." అంది కోపంగా

"చూడు కావేరీ! నువ్వు ఇంట్లో లేకపోవడం కన్న నాకింకేం సహకారం కావాలి? నువ్వింట్లో లేకపోబట్టేగా ప్రశాంతంగా రాసుకోగలిగాను ఈ నవల. మరి ఈ నవల పుట్టడానికి కారణం అదే అయినప్పుడు అదేగా చెప్పుకోవాలి.!" అన్నాడు రాజారావు.

కావేరి ముఖం కందగడ్డలా అయిపోయింది. చూస్తే రాజారావక్కడ లేడు..!




**డా॥కె.వి.రమణ,** ఐ.ఎ.ఎస్(రి) **ఆశీస్సులతో**

**గుడిబండి వెంకట రెడ్డి,**
**హాస్యానందం సౌజన్యంతో నిర్వహిస్తున్న**
**కార్టూన్ పోటీలు**

| | |
|---|---|
| **మొదటి బహుమతి** | -రూ.3000/-లు + మెమెంటో + సర్టిఫికెట్ |
| **రెండవ బహుమతి** | -రూ.2000/-లు + మెమెంటో + సర్టిఫికెట్ |
| **5 ప్రత్యేక బహుమతులు** | -రూ.1000/-లు ఒక్కొక్కరికి + మెమెంటో+ సర్టిఫికెట్ |

**అంశం ఏదయినా అవచ్చు.**


**బహుమతుల ప్రదానోత్సవ సభ జనవరి 2022 లో హైదరాబాదులో జరుగుతుంది.**


కార్టూన్లు చేరవలసిన ఆఖరి తేదీ: నవంబర్, 15, 2021
ఈ మెయిల్‌కి కార్టూన్లు పంపవలెను–
hasyanandampoteelu@gmail.com


వివరాలకు : 9849630637, 9849882783

# దీపావళి నవ్వులు



ఇంత చిన్న బాంబ్ కే భయపడుతున్నావా ఈ విషయం
తెలియక ఇన్నాళ్లు నీకు భయపడి చచ్చానుగా ..
T.R.బాబు


నేను తీసుకు రమ్మంది దీపావళి
సరుకులు...మీ సరుకు కాదు...
TR బాబు




మూడో ప్రపంచ యుద్ధం కాదు...
దీపావళి సంబరాలవి!!...
ఢాం
MOHAN KUMAR




ఎవడ్రా! ఇక్కడ
బాంబు పెట్టింది??




**గతంలో...** అమెరికాలో స్థిరపడ్డా బ్రహ్మచారి చందు. అందరికీలానే చందు పెళ్ళికోసం తండ్రి తన మరదలు సుబ్బలక్ష్మిని పెళ్ళి చేసుకోమని నెత్తినోరు కొట్టుకుని మొత్తుకుంటుంటాడు. తనకి మరదలు మీద ఏ ఫీలింగ్ లేదని చందు తెగించి చెప్పేస్తాడు. మూడు నెలల్లో యోగ్యురాలైన అమ్మాయిని తెచ్చి మా ముందు పెట్టు... లేదంటే చచ్చిపోతానని బెదిరిస్తూ తండ్రి ఈమెయిల్ పంపిస్తాడు. అమ్మాయిని వెతికే పనిలో ఉంటాడు చందు. మెక్సికన్ కిడ్నాపర్ ఓలేకి, సుబ్బు ఒక ఫోటో ఇచ్చి, ఆ అమ్మాయిని కిడ్నాప్ చేయమని చెప్తాడు. ఆ అమ్మాయి తెలంగాణ అసోసియేషన్ వారు నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాల్లో 6వ అయిటమ్ చేసే అమ్మాయని చెప్తాడు. ఆ కార్యక్రమం అయిపోయాక సౌమ్యను కిడ్నాప్ చేసి, ఒక గదిలో బంధిస్తాడు ఓలే!.... సౌమ్య ఓలేని నానా విధాలుగా ఇబ్బంది పెడుతుంటుంది. రాఘవరావు ఇంట్లోకి వెళ్ళిన సుబ్బు నానా ఇబ్బందులు పడుతుంటాడు.

**ప్రస్తుతం...**

**"ఆ కిడ్నాపర్లు దొంగనాయాళ్లు, పురుగులు పడి చస్తారు!..." అన్నాడు రాఘవరావు.**

**సుబ్బు లోలోపల ఓ గుటక మింగాడు.**

**ఈలోపు రాఘవరావు భార్య, సుబ్బుకు జ్యూస్ ఇచ్చింది.**

**"అయ్యో వద్దు ఆంటీ! నేను వెళ్లాలి!" అన్నాడు.**

**"తాగి పో!" అన్నాడు రాఘవరావు.**

**ఇక విధి లేక, సుబ్బు ఆ జ్యూస్ తాగసాగాడు.**

**ఈ లోపు, రామం ఫోన్ మోగింది.**

**రామం కాల్ లిఫ్ట్ చేసి- "హలో..." అన్నాడు.**

**స్పానిష్ కలిసిన, ఇంగ్లీష్‌లో మాట్లాడాడు ఓలే- "నువ్వు నాకు విడాకులు ఇప్పించావ్. అందుకే నీ భార్యను కిడ్నాప్ చేసాను!"**

**"విడాకులు ఇప్పిస్తే... శుభ్రంగా ఇంకో పెళ్ళి చేసుకోక... నా భార్యను ఎందుకు ఎత్తుకుపోయావ్?"**

"నిన్ను కాస్త ఏడిపిద్దామని ఎత్తుకుపోయాను. అంతే... బాగా ఏడ్చావా లేదా?"

"పెద్దగా ఏం ఏడవలేదు!"

"ఆ..ఏడవలేదా? నీ భార్యను వదిలిపెడుతున్నాను అని చెప్పడానికి ఫోన్ చేసానే! నువ్వేమో ఏడవలేదంటున్నావ్! మరి ఇప్పుడెలా?"అన్నాడు ఓలే.

"ఏడవలేదు. కానీ టెన్షన్ పడ్డాను."

"ఆ...టెన్షన్ పడ్డావ్ కదా! అది చాలు నాకు. నీ భార్యను ఇప్పుడే వదిలేస్తున్నాను."అని ఫోన్ కట్ చేసాడు ఓలే.

రామం, విషయాన్ని చందుకు ఇందుకు, రాఘవరావుకు చెప్పాడు.

"అసలు ఎందుకు కిడ్నాప్ చేసారో... ఎందుకు వదిలేస్తున్నరో!" అన్నాడు చందు.

"వాడికీ, వాడి భార్యకు నేను విడాకులు ఇప్పిం

చానట...అది వాడు చెప్పిన కారణం. కానీ, ఏదో జరిగింది." అన్నాడు రామం.

"మీ భార్య రాగానే, ఆ కిడ్నాపర్స్ ఆచూకీ కనుక్కుని, తీగ లాగి డొంక కదిలించి, అసలు ఈ కిడ్నాప్ ఎవరు, ఎందుకు చేయించారో కనుక్కుని, అమెరికన్ జైల్లో పారేయిస్తే, అమెరికన్ బొచ్చెలో బ్రెడ్ తింటూ బతుకుతాడు ఆ బట్టే బాజ్ గాడు!" అన్నాడు రాఘవరావు.

వింటున్న చందుకు పొలమారి, తాగుతున్న జ్యూస్ కాస్తా నోట్లోంచి, ముక్కుల్లోంచి బయటికొచ్చి చొక్కా మీద పడింది.

అందరు చందు వంక చూసారు.

"అయాం సారీ!" అన్నాడు.

"సారీ ఏంది సారీ... పోయి ఆ అంగీ మీద పడిన జ్యూస్ కడుక్కో పో!" అన్నాడు రాఘవ రావు.

చందు, బాత్ రూం లోకి వెళ్ళి ట్యాప్ ఆన్ చేసి, తన ఫోన్ తీసుకొని ఓసేకు ఫోన్ చేసాడు.

ఓసే ఫోన్ బిజీ అని వచ్చింది. 5 నిమిషాలు బాత్‌రూంలో ఆగి, మళ్ళీ ట్రై చేసాడు.

ఈ సారి ఓసే ఫోన్ లిఫ్ట్ చేసాడు.


"యేయ్, ఆ అమ్మాయిని వదిలేసావా?" అన్నాడు.

"అమ్మాయి కాదు.అమ్మాయిలు!... ఇద్దరిని వదిలేసాం."



## ఏడు వారాల నవ్వులు

(ARUN)




"ఎందుకు వదిలేసావ్?" అన్నాడు సుబ్బు కోపంగా.

"వదిలెయ్యక... ఇంట్లో పెట్టుకొని పిజ్జాలు బర్గర్లు జ్యూసులు ఇవ్వమంటావా?" అన్నాడు ఓ సే.

"అరే! నాతో ఓ మాటైన చెప్పకుండా ఎలా వదిలేస్తారు?" అన్నాడు సుబ్బు.

"ఏయ్!నువ్వే కదా వాళ్ళను ఏమైనా చేసుకో అని ఇంతకు ముందే అన్నావ్. మళ్ళీ ఇప్పు డేంటి మాట మారుస్తున్నావ్. అంటే, ఆ ఇద్దరు అమ్మాయిలలో... నీకు కావాల్సిన అమ్మాయి ఉందన్నమాట. అవునా? డబ్బు ఎగ్గొట్టడానికి, ఆ అమ్మాయిలు కాదు... అని డ్రామా ఆడు తున్నావ్ కదూ?" అన్నాడు ఓ సే సీరియస్‌గా.

"అబ్బబ్బ! కాదు. ఆ ఇద్దరు అమ్మాయిలలో ఆ లాయర్‌గాడి పెళ్లాం ఉందే, దాన్ని ఎందుకు వదిలేసారు. అది... నన్నూ,దీప్తి ని కరీబియన్ దీవుల్లో చూసింది."

"దీప్తి ఎవరు?"

"నా...నా...ఏయ్!... ఆమె గురించి నీకెందుకు?"అన్నాడు సుబ్బు.

"నువ్వే కదా సగం చెప్పి ఆపావు."

"అబ్బా! ఆ లాయర్ పెళ్లాన్ని సఫా చేస్తే సరిపోయేది!" అన్నాడు.

"ఓహో! అది వేరే కాంట్రాక్ట్ అవుతుంది. అసలు కిడ్నాపుకే నువ్వు మొత్తం డబ్బు ఇస్తా వన్న గ్యారంటీ లేదు... మళ్ళీ ఆ పని ఎలా చేస్తాం. వదిలేసాం."

"ఎక్కడికి వెళ్లారు..వాళ్ళు?"

"ఏట్లోకి. అరే, వదిలేసాక, వాళ్ళు ఎక్కడికి పోతే..మాకెందుకు. మిగతా డబ్బు కట్టు ముందు." అన్నాడు ఓ సే.

"పనే అవలేదు. డబ్బెందుకు కడతాను?" అన్నాడు సుబ్బు కోపంగా.

"చూడు! మేమసలే మంచి వాళ్లం కాదు." అన్నాడు ఓ సే.

"తెలుసు. అసమర్ధులు కూడా..." అన్నాడు సుబ్బు ఆవేశంగా.

ఈ లోపు, బాత్ రూం తలుపును ఎవరో కొడుతున్నట్లు అనిపించింది.

"ఆఁ!.." అన్నాడు సుబ్బు.


"ఏం సుబ్బు... బానే ఉన్నావా? ఆ జ్యూస్ దెబ్బకు కడుపులో బాహుబలి ట్రయిలర్ రన్ అయ్యిందా?" అన్నాడు రాఘవరావు.

"ఆ! అవును. వస్తున్నాను." అని ఫోన్ కట్ చేసి, అవసరం లేకపోయినా సరే... ఓ సారి ఫ్లష్ చేసి, మళ్ళీ ట్యాప్ తిప్పి, నిమిషం తర్వాత సుబ్బు బయటికి వచ్చాడు.

ఆ తర్వాత సుబ్బు, వాళ్ళకు బై చెప్పి వెళ్లి పోతుంటే... మళ్ళీ రామం అన్నాడు–

"నిజంగా మీరు కాదు కదా?"

"కాదు!" అనేసి బతుకు జీవుడా అను కుంటూ అక్కడి నుండి వెళ్లిపోయాడు సుబ్బు.



'నాకు ఇంతలా మతిమరుపు వచ్చిందా!' అనుకున్నాడు రామం.

అయితే, తాను చూసింది సుబ్బునే అన్న విషయం బల్ల గుద్ది రాఘవరావు కుటుంబం ముందు వాదించి ఉంటే, కథ మరో మలుపు తిరిగేదే!

✦ ✦ ✦

పోలీసులు రచన,సౌమ్య ల దగ్గర స్టేట్మెంట్ తీసుకుంటున్నారు.

ఓ బక్కపాటి పోలీసు, రచనకు ప్రశ్న వేశాడు.


"నిన్ను కిడ్నాప్ చేసిన వాడు ఎలా ఉన్నాడు?"

"బాగా లావుగా ఉన్న బక్క పల్చగా, బాగా ఎత్తుగా ఉన్న పొట్టివాడిలా, బాగా జుట్టున్న బట్టతలతో ఉన్నాడు. కళ్లకు తెల్లటి గాగుల్స్, ఎడమ చెవి లోపల అంటే బాగా లోపల ఓ పుట్టుమచ్చ, ఎడమ చేతి మీద ఎరుపురంగు కోతిబొమ్మ టాటూ వేయించుకొని ఉన్నాడు." ఒక్కటంటే, ఒక్క గుర్తు కూడా మ్యాచ్ అవ కుండా చెప్పింది రచన.

తనను కిడ్నాప్ చేసిన మైఖేల్ పట్ల మంచి అభిప్రాయం కలగడంతో అలా అబద్ధం చెప్పింది.

ఐతే, అక్కడే అమెరికన్ పోలీసులను రచన తక్కువ అంచనా వేసింది.

వాళ్ళు, ఆమె చెప్పినవన్నీ నోట్ చేసు కుంటూ, ఆమె బాడీలాంగ్వేజ్ గమనిస్తున్నారు.




"ఆ టాటూలో కోతి బొమ్మకు తోక ఉందా?"

"ఉంది... నో! లేదు!!"

"ఓహ్..తోక తెగిన కోతి బొమ్మ టాటూనా లేక తోక ఉన్నాసరే కనిపించలేదా?" అన్నాడు పోలీస్.

"అవును!" అంది.

"ఏంటి ఔను. తోక ఉన్న కోతా?తోక లేని కోతా?"

"సరిగ్గా గుర్తులేదు!" అంది.

"ఎత్తైన పొట్టివాడా? లావుగా ఉన్న బక్క పీనుగా? తెల్ల కళ్లద్దాలా?"

"అవును సర్!" అంది.

"నేను వెర్రివెధవలా కనిపిస్తున్నానా?!"

"అవును సార్!...అయ్యో కాదు సార్!" అంది.

"వాడు మీతో ఏం మాట్లాడాడు?"

"వాడు ఏదో భాషలో మాట్లాడాడు...నాకు సరిగ్గా అర్థం కాలేదు." అంది.

"స్పానిషా?"

"ఏమో, తెలీదు. ఇంగ్లీష్ మాత్రం కాదు!" అంది.

"ఏం మాట్లాడాడు?"

"అదే, అర్థం కాలేదన్నాను కదా?"

"అది కాదు, వాడు మీకు ఏదైనా చెప్పాలను కుంటే, మీతో ఎలా కమ్యూనికేట్ చేసాడు?"

"సైగలు చేసాడు!" అంది.

"అంటే ఎలా?..."

ఆమె గాలిలో సున్నాలు చుడుతూ సైగ చేసింది.

"అంటే ఏమిటి దీనర్థం?"అడిగాడు పోలీస్ చిరాగ్గా.

"పిజ్జా తింటావా? బర్గర్ తింటావా?...అని నన్ను ఇలా అడిగాడన్నమాట!" అంది.


"ఓహ్! ఈ సైగలో ఇంత అర్థం ఉందా? ఇంకా ఏం అడిగాడు?"

మళ్లీ గాలిలో సున్నాలు చుట్టింది.

"దీనర్థం?"

"అరిస్తే చంపుతా!"

"ఓహో!... ఏ స్కూల్లో చదివావ్ తల్లీ నువ్వు?" అన్నాడు. **(సశేషం)**



# మాటల్లేవ్! నవ్వులే!!

మన కార్టూనిస్టులు క్యాప్షన్‌లెస్ కార్టూన్లలో కూడా సిద్ధహస్తులు కావాలనే ఉద్దేశంతో ప్రతినెలా 6క్యాప్షన్‌లెస్ కార్టూన్లకు 200 రూపాయలు చొప్పున బహుమతులు! ఇది పోటీ కాదు! ప్రోత్సాహకం మాత్రమే!!




శ్రీ తోట జగన్నాథరావు, సరోజినీ స్మారకంగా, కార్టూనిస్టు శ్రీ టి.ఆర్.బాబు 3 కార్టూన్లకు & శ్రీ నాగిశెట్టి 3 కార్టూన్లకు ఈ బహుమతులు ఇస్తున్నారు.

నిర్వహణ: **నాగిశెట్టి**

## బహుమతి పొందిన కార్టూన్‌లు

































మీ కార్టూన్లు ఈ మెయిల్‌కి ప్రతినెలా 15వ తేదీలోగా పంపండి quitefun.hasyanandam@gmail.com



# ఓరి మానవా! నీవు మారవా!?

అభిమన్యు
9440204748

**సెల్‌ఫోన్‌లో అలారం మోత తో నిత్యానందం నిద్రలేచాడు. మంచం మీద కూర్చుని దేవుడ్ని తలచుకున్నాడు ఎప్పటిలానే. చాలా....చాలామందిలానే...**

మరుక్షణం గదిలో చిన్న మెరుపు మెరిసింది. మెరుపులోంచి 'నిత్యా నందం!' అని వినిపించింది.

నిత్యానందం ఆశ్చర్యంగా ఆ మెరుపు వైపు చూసి "ఎవరు!?" అని అడిగాడు.

"దేవుడ్ని!"

"ఆ.....!?"

"అవును. దేవుడ్ని. ఎందుకు పిలిచావ్?"

"నేనెప్పుడు పిలిచాను?"

"రోజూ పిలుస్తున్నావుగా....ఒక్కసారి కనిపించు అని."

"అవునవును! నిజం!! నీతో చాలా పని వుంది. నిన్ను చాలా విషయాలు అడగాలి."

"అయితే కానీ..."

"నీవు దేవుడివి కదా! సకల జల, చర, జీవరాశుల్ని సృష్టిస్తావు. చంపిస్తావు. ఇలా పాలిస్తున్నావు. అడిగేవారు లేరనా?!" అడిగాడు నిత్యానందం.

"అవును!"

"ముఖ్యంగా మనిషి గురించి అడుగుతున్నాను. ఈ మనిషిని తీసుకు వెళ్లి అదుగో అక్కడ కూర్చోబెట్టావు. అంటే ఉన్నత స్థానం ఇచ్చావు."

"అవును. నాకు మనిషి అంటే ఇష్టం!"

"అవునా? అయితే ఈ రోగాలు ఏంటి? రొచ్చులు ఏంటి?! ఈ ప్రేమలు ఏంటి?! అభిమానాలు ఏంటి?!" నిత్యానందం వాయిస్ పెరిగింది.

"ఆకాశం, నేల, నీరు, గాలి, వెలుతురు నా స్వంతం. చిన్నా చితక జీవరాశులతో పాటే నువ్వూనూ...."

"ఓహో! అలాగా? మరి ఏ జీవికీ లేని ఫీలింగ్ అంటే స్పందనలు ఈ మనిషికి ఎందుకిచ్చావు స్వామీ?"

"ఈ విషయంలో పొరపాటు చేసానే మోనని అప్పుడప్పుడు ఫీల్ అవుతాను."

"అవునూ... ఏంటి? మేమంతా నీ బిడ్డలమే కదా! ఈ తేడాలు ఏంటి? అయినా నీ పరిపాలన నాకు నచ్చ లేదు!"

"మంచిది!"

"అంతేలే.....కొందరికి పూర్ణాయుష్షు ఇస్తారు. కొందరికి అర్థాయుష్షు ఇస్తారు. ఇంకొందరిని ఇట్టే చంపేస్తారు. ఏమైనా నాకు అంతా సమా నమే అంటారు. " అన్నాడు నిత్యానందం.

"అంతా మీ ఖర్మ. పూర్వజన్మ సుకృతం.... సరిసరి నీకేం కావాలి?? తెగ విసిగించేస్తున్నావ్?"

"వరం కావాలి."

"ఏ వరం?"

"ఆయుష్షు పెంచుకునే వరం."

"ఆ.....!?"

"అవును! ఎదుటి వారి ఆయుష్షును పెంచే, పంచే వరం కావాలి! నా ఆయుష్షు కూడా!?"

"నీకు పిచ్చా?"

"డబ్బు పంచుకుంటున్నారు... భూమిని పంచుకుంటున్నారు... పశువుల్ని పంచుకుంటున్నారు... ఆఖరికి తల్లిదండ్రుల్ని కూడా పంచు కుంటున్నారు. ఏం!! ఆయుష్షు పెంచుకోకూడదా? పంచుఓకూడదా?"

దేవుడు నవ్వాడు.

"నువ్వు తెలివైన మూర్ఖుడివి!" అని తిట్టాడు.

"కావచ్చు కాని నాకు ఆ వరం కావాలి."


"అటువంటి వరం కోరి నిన్ను నువ్వు నాశనం చేసుకుంటున్నావు! అయితే ఒక షరత్తు... ఏమిటంటే... నీవు వందమందికి మాత్రమే ఆయుష్షు పెంచగలవు. తరువాత పెంచే ఆయుష్షు నీ ఆయుష్షులో నుండి సగం తగ్గిపోతుంది." దేవుడు హెచ్చరించి, "తథాస్తు!" అని మాయ మై పోయాడు.

నిత్యానందం చాలా ఆనందంగా ఉన్నాడు.

తనకు దొరికిన వరం గురించి ఎవ్వరికీ చెప్పలేదు. ప్లాన్ ప్రకారం ఆయుష్షును చాలా గుంభనంగా సేల్ చేస్తున్నాడు.

తత్ఫలితంగా డబ్బు వసూలు చేస్తు న్నాడు. ఈ ప్రపంచంలో డబ్బు లేనిదే ఏదీ జరగదు... నిజానికి



ప్రపంచమే డబ్బు చుట్టూ తిరుగుతుందని నిత్యానందం నమ్మకం.

నిత్యానందం అధునాతనమైన భవంతి కట్టాడు. భార్యకు ఒంటినిండా బంగారు నగలు కొన్నాడు. అంగరంగ వైభవంగా కూతురికి పెళ్ళి చేసాడు. కొడుకుతో సాఫ్ట్‌వేర్ కంపెనీ పెట్టించాడు. రెండు కార్లు కొన్నాడు.

బంధువులు, మిత్రులు, ఇరుగుపొరుగు వారు నిత్యానందాన్ని చూసి కుళ్ళిపోతున్నారు.

కాలం పరుగెడుతుంది... వందమందికి ఆయుష్షు అమ్మడం అయిపోయింది.

ఈలోగా ఓ ప్రముఖ రాజకీయ నాయకుడి దగ్గర్నుంచి నిత్యానందానికి పిలుపు వచ్చింది.

ఆ నోట ఈ నోట ఆయుష్షు అమ్మే విషయం ఆ రాజకీయ నాయకుడుకి తెలిసి కబురెట్టాడు.

ఆ రాజకీయ నాయకుడికి యుగాంతం జీవించేయాలని, దండుకున్నంత దండుకోవాలని, రాబోయే ఎన్నికల్లో గెలవకపోయినా సి.ఎమ్ అవ్వాలని చిరకాల కోరిక. తన ఆయుష్షు పెంచాలని అడిగాడు.


కుదరదని అన్నాడు నిత్యానందం.

ఒప్పించడానికి కుళ్ళబొడిచారు. పిడి గుద్దులు గుద్దారు. లాఠీలతో కొట్టించారు. ఇల్లు నాశనం చేసారు. డబ్బు నగలు దోచుకున్నారు. ఫ్యామిలీని కిడ్నాప్ చేసారు.

"ఇప్పుడు ఆయుష్షు పెంచితే నేను బ్రతకను!!" అని నిత్యానందం అరిచాడు.

"నువ్వెందుకు బతకడం.....? బతికి ఏం సాధిస్తావు? లోకంలో చాలామంది ఛస్తున్నారు. అందులో నువ్వొకడివి!"

ఆ నాయకుడి మనుషులు నిత్యానందం కాళ్ళు, చేతులు విరగేట్టుగా కొట్టి, కట్టి మంచం మీద పడేసారు. మగతగా నిద్రలోకి జారుకున్నాడు నిత్యానందం.




"నిత్యానందం......నిత్యానందం"

ఎవరో పిలిచినట్లుగా అనిపిస్తే...

"ఎవరు....!?" అని మూలిగాడు దెబ్బల బాధతో.

"నేను.....దేవుడ్ని."

"స్వామి! వచ్చావా?"

"నేను చిలక్కి చెప్పినట్లు చెప్పాను... విన్నావా?"

"నన్ను క్షమించు స్వామీ. నేను అల్పుణ్ణి."

"ఏంటీ!... 'ఉన్నావా? అసలున్నావా?' అని నా ఉనికిని ప్రశ్నిస్తూ పాటలు పాడతావా?... నా మీద జోకులు వేస్తావా?..." దేవుడు చిద్విలాసంగా నవ్వుతూ అన్నాడు.

"అయ్యా! దేవుడుగారు... నన్ను క్షమించండి. నీకు వెయ్యి నూట పదహారు కొబ్బరికాయలు కొడతాను."

"అదిగో నన్ను కూడా లంచగొండిని చేస్తున్నావు."

"ఆ....ఆ....దయామయుడివి నా మీద దయ చూపవా!?" అని నిత్యానందం కన్నీరు పెట్టుకున్నాడు.


"వచ్చిన దగ్గర్నుండి చూస్తున్నాను. దొంగ ఏడుపులు ఏడుస్తున్నావు గాని, నేనిచ్చిన వరం వెనక్కి తీసుకోమని అంటావని చూస్తున్నాను. ఓరి మానవా....నీవు తెలివైనవాడివి కాదు. స్వార్థానికి ప్రతిరూపానివి. నీవే కాదు చాలా మంది మేధావులమని విర్రవీగుతూ తమ గోతులు తామే తవ్వుకొంటుంటారు... నీ స్వార్థం నీదైతే ఆ నాయకుడిది మరో రకం స్వార్థం. దీనికి అంతమే లేదు. నీకు కనువిప్పు కలగాలనే ఒక్కక్షణం నీకు నీ వరం తాలూక ఫలితం అనుభవంలోకి తెప్పించి చూపించా! అయినా ఆయుష్షు పెంచుకుని ఏం చేద్దామని ఇంతమంది నీ దగ్గరకు వచ్చారు చెప్పు! ఎదుటివాళ్ళను దోచుకోవడానికే కాదా!" అని దేవుడు అంతర్ధానమయ్యాడు నిత్యానందానికి ఇచ్చిన వరంతో.

# నెల నెలా నవ్వుల వెన్నెల




ప్రపంచ తెలుగు కార్టూనిస్టులు కలిసి ఏర్పరుచుకున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు ప్రతి నెలా ఒక అంశం మీద హాస్యానందంలో వేసే కార్టూన్ల సమాహారం.


## ఈ నెల అంశం- తారాజువ్వలు


























నువ్వు ఎంత ప్రయత్నం
చేసినా పెట్రోల్ ధరలకన్నా
పైకి ఎగరలేవు జువ్వీ!



నువ్వు వేసే 'తారాజువ్వలు'
అందరికంటే చాలా పైకి వెళ్తాయంటే
నేను మరోలా
అర్థం చేసుకున్నాను-


దీపావళి సీజన్ లోనైనా
కాస్త రెస్ట్ తీసుకోవచ్చుగా?!


రాజకీయ
నాయకుల
యూ టర్న్
రాజకీయ
నాయకుడు
పెండేల


Oooo


ఇదేదో కొత్త జువ్వలా ఉందే! ఎప్పుడూ చూడ్లేదు!!
SENSEX
NSE
BSE
Sridhar


పాపం.. ఈ మనుషులు
మనలా బ్రతికుండగా
పైకి రాలేరు..
మనమే గ్రేట్..!!

# ఆరనీకుమా ఈ దీపం

వి.వి.ఆర్.కిషన్
9100668811

**భర్త హాస్పిటల్ నుంచి ఫోన్ చేసి- "పెద్దమ్మ పోయింది. బాడీ తీసుకువస్తున్నా!" అన్నాడు.**

పెద్దమ్మ అంటే రామలక్ష్మి స్వంత అత్తగారి అక్కగారు. వారం నుంచీ నడుస్తున్న విషయమే కాబట్టి అంత బాధగా లేదు. వెళ్లి అత్తగారికి చెప్పింది. ఆవిడ కూడా ప్రిపేర్ అయ్యింది కాబట్టి ఓ నిట్టూర్పు విడిచి, గోడకి జారబడిపోయింది.

పిల్లలిద్దరూ ఒకళ్ళు ఫోనూ, ఇంకోళ్ళు ట్యాబుతో వాళ్ళ లోకంలో వాళ్ళున్నారు.

"పెదనాయనమ్మపోయిందర్రా!" అని చెప్పింది.

'ఎక్కడికి?' అడిగాడు ఒకడు.

"పోవటం అంటే ఏమిటి?" అన్నాడు రెండోవాడు.

ఇంగ్లీషులో చెప్తే అర్థమయింది.

'తతంగం అంతా అయ్యేసరికి, రెండవ్వచ్చు. ఈ కరోనా మహమ్మారి పుణ్యమా అని జనం కూడా పెద్దగా రారు!' అనుకుంటూ వంటకి ఉపక్రమించింది.

అంతలో పెద్దత్తగారి పార్థివదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు.

చాన్నాళ్ల నుంచీ ఆవిడ ఆ ఇంట్లోనే పక్షవాతంతో ఉన్నది. ఎనిమిది పదులు దాటిన వయసు. మంచాన పడి ఐదారేళ్లయిందనుకుంటా. నరక యాతన... మంచం మీద ఉన్నవాళ్ళకి కాదు. చేసేవాళ్ళకి..! తిట్టుకుంటూనో, సణుక్కుంటూనో పాపం అక్కకి అత్తగారుచాలా సేవ చేసింది.

అత్తగారికి కాఫీ ఇచ్చి, అరకప్పు తనూ తీసుకుని చప్పరిస్తూ రామలక్ష్మి ఆలోచిస్తోంది.

వంటలక్క ఏమై ఉంటుంది? ఏమాటకామాటే చెప్పుకోవాలి... అత్తగారు చాలా ఫ్రెండ్లీగా ఉంటుంది.

'ఇంతకంటే దరిద్రం' అనే సీరి యల్లోలా ఉండి ఉంటే...ఆమ్మో... తన జీవితం ఎలా ఉండేదో..! ఆలోచనలతోనే ఇంటి పని చక్క బెడుతోంది రామలక్ష్మి.

బుర్రంతా అదే ధ్యాస, "వంటలక్క ఏమైంది?"

కాలుకాలిన పిల్లిలా క్షణం స్థిమితం లేకుండా ఇల్లంతా తిరుగుతోంది. రామలక్ష్మి పాతకాలం వంటలు బానే చేస్తుంది. అత్తగారికి వంకాయ కూర చాలా ఇష్టం. నిజానికి ఈ రోజు చేద్దామని నిన్నే అనుకుంది, శవాన్ని ఇంట్లో పెట్టుకుని "...అల్లం పచ్చిమిరపకాయి పెట్టి వంకాయ చెయ్యనా?" అని అడిగితే ఏం బావుంటుంది?'

అన్యమనస్కంగా వంట చేసేస్తోందే గానీ బుర్రలో అవే ఆలోచనలు. ఆయన తమ్ముడు అమలాపురం నుంచి రావాలి. వీడియో కాల్‌లో శవాన్ని... సారీ... పార్థివదేహాన్నిచూపించేస్తే ఓ పని అయిపోతుంది. బయటి నుంచి వచ్చే వాళ్ళెవరూపెద్దగా లేరు కాబట్టి సాయంత్రానికల్లా ఈ తతంగం అయిపోతుంది. అవకపోతే?... ఆ ఆలోచన రాగానే రామలక్ష్మి వళ్ళు జలదరించింది....


వంటలక్క ఏమైంది?

సాయానికి సురేష్‌తో పాటు ఆఫీసు వాళ్ళు వచ్చారు.

అరగంటలో వైకుంఠ రథం సిద్ధం చేసారు. పెద్ద హంగామా లేకుండా అంతిమయాత్ర మొదలయ్యింది. శవం లేస్తూంటే అత్తగారు ఒక్కసారిగా ఘొల్లుమంది. ఏడవకపోతేబాగోదు... ట్రై చేసి సాధించింది. పిల్లలు బిక్కమొహం వేశారు.

కార్యక్రమం అయిపోయింది.

సురేష్ కూడా భోజనం అయ్యిందనిపించి, షాపింగ్ బాగ్ పట్టుకుని బయల్దేరాడు. "సామాన్లు లిస్టు వాట్సాప్లో పెట్టాను... ఎప్పుడూ తెచ్చే బ్రాండ్లే తెండి. క్రితం సారికాఫీ పొడి ఏదో కొత్తదని తెచ్చారు. మీ అమ్మగారికి నచ్చలేదు!" అంది.




భార్య వంక ఓ చూపు చూసి- "పదోరోజు కార్యక్రమాలకి సత్రంలో ఏర్పాట్లూ అవీ మాట్లాడి వస్తాను". అంటూ బయలుదేరాడు.

"ఓ! ఇదో కార్యక్రమం ఉంది కదూ?" అను కుంటూ అత్తగారి గదిలోకి తొంగి చూసింది.

ఆవిడ శూన్యంలోకి చూస్తూ కూర్చుంది.

వేడి వేడి టీ తీస్కెళ్ళి కుర్చీ దగ్గరే పెట్టింది. ఒక్కసారి ఆ

కప్పుకేసి చూసి, ఆవిడ మళ్ళీ ఆలోచనల్లోకి వెళ్ళింది.

ఆవిడ దిగులు ఏమిటో తను అర్థం చేసుకోగలదు.

"అంతా మనం అనుకున్నట్టే జరుగుతుంది. మౌనిత వల్ల ఇబ్బందేం లేదు." అయినా ఇంకెంత? మరో రెండు గంటలు" అందామా అని నోటిదాకా వచ్చింది.... అంటే బావుంటుందా?... బాగోదా?

నిర్ణయం మార్చుకుని ఇవతలికి వచ్చేసింది.

టెన్షన్ ఎక్కువైంది.

సమయం దగ్గర పడుతోంది.

మళ్ళీ అత్తగారివైపు చూసింది.

ఈ సబ్జెక్ట్ లేవనెత్తితే బావుంటుందా?

ఆరు కావస్తోంటే టెన్షన్ ఎక్కువైంది.

పిల్లలకి బోర్నవిటా అదీ ఇచ్చి, ఫ్రెష్ అయ్యేసరికి ఆరూ నలభయ్.

'నా పరిస్థితే ఇలా ఉంటే, ఆవిడ పరిస్థితి ఇంకెలా ఉంటుందో?!!' అత్తగారి మీద జాలి ఇంకాపెరిగిపోయింది.

సరిగ్గా ఏడు గంటలు.

గబాగబా మెయిన్ డోర్ మూసి, పిల్లల్ని ఓ సారి గమనిస్తూ అత్తగారి గదిలోకి నిదానంగా అడుగుపెట్టింది.

అడిగితే బావుంటుందా? బాగోదా?

ముఖం చూడగానే రామలక్ష్మికి ఆవిడ మనసు అర్థంఅయ్యింది.

అయినా సంశయిస్తూనే సోఫాలో కూర్చున్న!

"నేను చెప్తున్నాగా, వంటలక్క వచ్చేస్తుంది. నీవు అనవసరంగా దిగులు పడకు..." నన్ను ఓదారుస్తూ తల నిమిరారు.

రోజు మొత్తంలో మొదటిసారి వర్ధనమ్మ నోరు విప్పింది.


"అవునే! నువ్వు అంటూనే ఉన్నావు గానీ, నాకు చాలా ఆందోళనగా ఉంది....

ఇప్పుడు దీప, ఇహ ఆ మౌనిత పని పడుతుంది. కార్తిక్ ని రక్షించుకుంటుంది"అంది.


అత్తగారి మనసు తెలుకున్న రామలక్ష్మి ధైర్యంగా టీ.వీ ఆన్ చేసింది.


'కార్తీక దీపం' మొదలైంది.


పైన ఫోటోలోంచి పెద్దత్తగారు కూడా అర్ధ నిమీలిత నేత్రాలతో ప్రశాంతంగా సీరియల్ చూస్తోంది.




# దీపావళి నవ్వులు




**హా**స్యానందం ఫుల్‌పిల్లర్ కళారత్న శ్రీ బ్నింగారి పుట్టిన్రోజు సందర్భంగా... శ్రీసారిపల్లికొండలరావుగారి సారధ్యంలో, యువకళావాహిని ఆధ్వర్యంలో బ్నింగారు రచించిన 'బాపుబొమ్మల్లో మహాప్రస్థానం, శ్రీ తనికెళ్ళ భరణిగారి వివరణలతో మహాకవి శ్రీశ్రీ కవితా ఓ కవితా పుస్తకావిష్కరణలు జరిగాయి. శ్రీ సారిపల్లి కొండలరావుగారు సభాధ్యక్షత వహించగా, అతిథులుగా శ్రీయుతులు తనికెళ్ల భరణి, ఓలేటి పార్వతీశం, లంక లక్ష్మీనారాయణ, బ్నిం, యర్రప్రగడ రామకృష్ణ, రాము.పి పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాస్యానందం సంపాదకులు శ్రీబ్నింగారి ప్రత్యేక సంచికని బహూకరించారు.





Owned & Published by : Ramu Panda from D.No.8-215/4, Yerrabalem, Guntur Dist.
Printed at: Rainbow Print Pack, Hyderabad. Edited by.Ramu.P

# PRIYANKA PANDA
DESIGNER STUDIO


## MEN

*Sherawani, suits,
blazers, tuxedo, shirts,
trousers, kurtas,
digital printed t-shirts*

## WOMEN


*Lehangas, blouses,
aari / maggam work,
long frocks, wester wear,
sarees, shararas,
palazzo, culottes*

**Designing & Stitching**


Priyanka Panda Designer Studio, Plot No-173, OU Colony, Shaikpet, Manikonda Road,
Hyderabad-500 008
Call: +919959222411. email: labelpriyankapanda@gmail.com

Hasyanandam November 2021. RNI No. APTEL 08387/01/1/2003-TC



చవకబారు వస్తువులు విలువైనవి
కావు...
విలువైన వస్తువులు చవకగా
ఉండవు!!

Jaquar

**Sambamurty Enterprises**
12-10-04, Convent Street, Vijayawada-520 001.
fone: 0866-2563824, 9676444548